





# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 185 వెల : 4 శనివారం 21 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


## కొండా మురళి వ్యాఖ్యలపై
# నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



వివరాలు 2లో

## బలమైన అభివృద్ధి దిశగా
# బీహార్ పయనం

☛ఆటవిక రాజ్యం నుంచి బీహార్‌ను బయటపడేశాం ☛55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ రోడ్లు వేశాం ☛1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్, 26 కోట్ల మందికి మంచినీటి సరఫరా ☛పేదలకు మరో మూడుకోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తాం ☛మళ్లీ ఆటవిక రాజ్యాన్ని రాకుండా అడ్డుకోవాలి ☛బీహార్ పర్యటనలో ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు



**పాట్నా, జూన్ 20 :** బీహార్‌ను ఆటవిక రాజ్యంలోకి నెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న బీహార్‌లో తాజాగా మరోసారి పర్యటించిన మోదీ.. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిపై నిప్పులు చెరిగారు. బీహార్‌ను 'లైసెన్స్ రాజ్' సుదీర్ఘ కాలం పేదరికంలోనే ఉంచిందని, ఇందులో దళితులే అతిపెద్ద బాధితులుగా మారారని ఆరోపించారు. రాష్ట్రంలోని సివాన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన.. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా సాగుతుందన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని,

మిగతావి 2లో

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

☛వారిని ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర
☛ఇంగ్లీష్ ఒక వారదిలాంటి భాష మాత్రమే..
☛అమిత్ షా వ్యాఖ్యలకు ఎక్స్ వేదికగా రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జూన్ 20 :** ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు త్వరలోనే సిగ్గుపడాల్సి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ శుక్రవారంనాడు తప్పుపట్టారు. దేశంలోని పేద పిల్లలను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని అన్నారు. 'ఇంగ్లీష్ అనేది డ్యామ్ కాదు, ఒక బ్రిడ్జి. ఇంగ్లీష్ అంటే సిగ్గు కాదు, పవర్. ఇంగ్లీషు అనేది ఒక చైన్ కాదు, చైన్‌లను బ్రేక్ చేసే పరికరం. ఇండియాలోని పేద పిల్లలు ఇంగ్లీష్ చదువు కోవడం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు

మిగతావి 2లో



## విశాఖ చేరుకున్న
# ప్రధాని మోడీ

- విమానాశ్రయంలో గవర్నర్, చంద్రబాబు స్వాగతం

**విశాఖపట్నం, జూన్ 20 :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం విశాఖకు చేరుకున్నారు. అంతర్జాతీయ యోగాలో పాల్గొనేందుకు ఒడిశా నుంచి నేరుగా విశ్వాఖకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు,

మిగతావి 2లో

## బనకచర్లపై ఎపి సిఎంతో
# చర్చలకు సిద్ధం

☛జలవివాదాల పరిష్కారానికి ముందుంటాం
☛ఎపితో కలసి వెళ్లాలన్నదే మా సిద్ధాంతం
☛ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు కోరుకోవడం లేదు
☛23న కేబినేట్‌లో చర్చించి ఎపిని చర్చలకు ఆహ్వానిస్తాం
☛బిఆర్ఎస్ హయాంలోనే బనకచర్ల కోసం జీవోలు
☛ఆనాడు మాట్లాడని హరీష్ ఇవ్వాళ మాట్లాడడంలో అర్థం లేదు
☛ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి





**న్యూఢిల్లీ, జూన్ 20 :** ప్రస్తుత ప్రాజెక్టుల్లో మార్పులు చేస్తే.. తెలంగాణ, ఎపి ఒకరికొకరు చెప్పుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విభజన చట్టం ప్రకారం గతంలో సిఎంల స్థాయిలో చర్చలు జరిపామని, అనేక అంశాలను చర్చించామని పేర్కొన్నారు. బనకచర్లపై కూడా తమతో చర్చించి ఉంటే బాగుండేదని అన్నారు. తెలుగువారి మధ్య అనవసరమైన సమస్యలు ఉండొద్దని తెలిపారు. తెలంగాణకు పైన, కింద ఉన్న

మిగతావి 2లో

## బండి సంజయ్‌కు
# కోర్టులో ఊరట



వివరాలు 2లో

# యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్య నాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు



వివరాలు 2లో

# పోలవరంతో భద్రాచలం మునక

☛ రాముడు తెలంగాణలో..భూములు ఎపిలో... ☛ఎపిలో కలిపిన ఐదూళ్లు వెంటనే వెనక్కి ఇచ్చేయాలి ☛తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్




**హైదరాబాద్,జూన్20:** పోలవరం నిర్మాణంతో భద్రాచలం పూర్తిగా మునిగిపోవడం ఖాయమని, అందుకే తాము పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే వ్యతిరేకించామని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అప్పట్లో తాము సుప్రీంకోర్టుకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసినా ప్రాజెక్టు ఆగలేదని తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణకు ముంపుపై శుక్రవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన గ్రామాల్లో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని, పురుషోత్తపట్నం, గుండాల, ఎట్టపాక, కన్నాయగూడెం, పిచ్చుకలపాక గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు.పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి

మిగతావి 2లో



## ఐదు రోజుల్లో రూ.7,310.59
# కోట్లు విడుదల

- ఏడెకరాల వరకు ఉన్న వారికి నిధులు జమ

**హైదరాబాద్,జూన్20:** రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం నిధుల జమ కొనసాగుతోంది. ఏడెకరాల వరకు ఉన్న వారికి శుక్రవారం నిధులు జమ అయ్యాయి.

మిగతావి 2లో

## కెసిఆర్ హయాంలో
# మరో అక్రమం

☛సిఎం, మంత్రుల ఆదాయ పన్ను చెల్లింపులు
☛ప్రత్యేకంగా 917 జీవో విడుదల



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇంగ్లీష్ వద్దనడం పేదలను చులకన చేయడమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టం లేదు. వాళ్లను ప్రశ్నించేవారు ఉండకూడదని వారు కోరుకుంటున్నారు. తమతో సమానంగా ఎదగడం కూడా వారికి ఇష్టం లేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రతిరోజూ ఇంగ్లీష్ మాట్లాడవద్దని,హిందీలో మాట్లాడమని చెబుతుం టారని, అయితే ఆర్ఎస్ఎస్, బీజేపీలోని పిల్లల మాత్రం ఇంగ్లీషు విద్యకు వెళ్తుంటారని, దీని వెనుక కారణమేమిటని రాహుల్ ప్రశ్నించారు. ఎందుకంటే పేద పిల్లలు బోర్డ్ రూముల్లోకి ఎంటర్ కారాదని, అధిక వేతనాలతో కూడిన ఉద్యోగాలు రాకూడదని వారు కోరుకుంటున్నారని అన్నారు. వాళ్లు ఇంగ్లీషు స్కూళ్లకు వెళ్లి కాంటాక్టులు పెంచుకుంటారని, పేద పిల్లలకు మాత్రం తలుపులు మూసేస్తారని ఆక్షేపణ తెలిపారు.సాధికారతకు మాతృభాషతో పాటు ఇంగ్లష్ చాలా అవసరమని, ఇంగ్లీష్ విద్య విద్యార్థులకు ఆత్మవిశ్వా సాన్ని, ఉపాధిని కల్పిస్తుందని రాహుల్ అన్నారు. దేశంలోని ప్రతి భాష ఆత్మవంటిదని, సంస్కృతి, నాలెడ్జికి ప్రతీక అని అన్నారు. భాషాభివృద్ధి జరగాలని, అదే సమయంలో ప్రతి ఒక్క పిల్లవాడికి ఇంగ్లీష్ బోధించాలని అన్నారు. అప్పుడే ప్రపంచంతో భారత్ పోటీ పడగలుగుతుందని, ప్రతి ఒక్క పిల్లవాడు సమానావకాశాలు పొందగలడని రాహుల్ స్పష్టం చేశారు. తన ఎక్స్ అకౌంట్‌లో హిందీ భాషలో రాహుల్ గాంధీ ఈ పోస్టు చేశారు. ప్రతి భారతీయ భాషకు ఆత్మ, సంస్కృతి, జ్ఞానం ఉన్నాయని, వాటిని ఆదరించాలని, అదే సమయంలో ప్రతి చిన్నారికి ఇంగ్లీష్ భాషను నేర్పాలన్నారు. ప్రపంచంతో పోటీపడాలంటే ఇండియాకు ఇదో మార్గమని, ఇది ప్రతి పిల్లవాడికి సమాన అవకాశం కల్పిస్తుందన్నారు.

## విశాఖ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. శనివారం విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని, అక్కడ నుంచి నౌకాదళ అతిథిగృహానికి వెళ్లి రాత్రికి అక్కడే బసచేస్తారు. 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగాసనాల్లో పాల్గొంటారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత ఉదయం 11.50 గంటలకు దిల్లీకి తిరుగు పయనమవుతారని సమాచారం.

## బండి సంజయ్‌కు కోర్టులో ఊరట

హైదరాబాద్,జూన్ 20: రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. కాగా సూర్యపేట జిల్లా పెన్‌పహడ్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై నమోదయిన కేసు న్యాయస్థానం కొట్టివేసిన విషయం విధితమే. ఈక్రమంలోనే మిగిలిన కేసులు కొట్టివేయాలని హైకోర్టులో బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల



(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులకు పెట్టుబడి సాయం అందుతోంది. ఐదో రోజు శుక్రవారం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. అందుకోసం ప్రభుత్వం మరో రూ.905.89 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లో రూ.7,310.59 కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. ఇప్పటి వరకు 65.12లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందిందన్నారు. విస్తీర్ణంతో సంబంధం లేకుండా సాగుభూమికి సాయం అందజేస్తామని స్పష్టం చేశారు.

# బలమైన అభివృద్ధి దిశగా బీహార్ పయనం

(మొదటి పేజీ తరువాయి)

26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని, తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. 'బిహార్‌ను ఎన్డీయే అభివృద్ధి చేస్తుందనడానికి మర్హౌరా రైలు ఫ్యాక్టరీ ఓ ఉదాహరణ. ఇప్పుడు ఆఫ్రికాలోనూ బిహార్‌కు ప్రశంసలు వస్తాయి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు పట్టించుకోని సరన్ జిల్లాలోనే ఈ రైల్వే ప్రాజెక్టు కొనసాగుతోంది. తయారీ, ఎగుమతుల్లో ఈ జిల్లా ఇప్పుడు ప్రపంచ పటంలో స్థానం సంపాదించుకుంది. బిహార్ అభివృద్ధిని సుదీర్ఘకాలంగా 'జంగిల్ రాజ్' అడ్డుకుంది. కానీ, ఇప్పుడు బిహార్‌లో తయారైన ఇంజిన్ ఆఫ్రికన్ రైలుకు శక్తినిస్తుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ అని మా ప్రభుత్వం చెబుతుంటే.. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మాత్రం 'పరివార్ కా సాత్' అంటూ వారి కుటుంబ శ్రేయస్సుకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశంలో పేదరికానికి కాంగ్రెస్ 'లైసెన్స్ రాజ్' కారణమన్నారు. నేతల కుటుంబీకులు ధనవంతులు కాగా.. సామాన్యులు మాత్రం పేదలుగానే మిగిలిపోయారన్నారు. రానున్న రోజుల్లో మూడు కోట్ల ఇళ్లు నిర్మిస్తామన్నారు. ప్రజాసేవ చేయకుంటే తాను ప్రశాంతంగా నిద్రపోలేనని.. రాత్రి-పగలు ప్రజల కోసమే పని చేస్తానని వ్యాఖ్యానించారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బనకచర్లపై ఎపి సిఎంతో చర్చలకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలతో వివాదం కోరుకోవట్లేదని స్పష్టం చేశారు. కింది రాష్ట్రంగా ఎపికి హక్కులు ఉన్నాయంటున్నారు.. కానీ, అదే రకమైన హక్కులు తెలంగాణకు కూడా ఉంటాయని గుర్తు చేశారు. 23న రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉందని తెలిపారు. అందులో బనకచర్లపై చర్చిస్తామని అన్నారు. ఒక అడుగు ముందుకేసి తామే ఎపిని చర్చలకు పిలుస్తామని పేర్కొన్నారు.మోదీ సీట్లో కూర్చోవాలంటే చంద్రబాబు సపోర్టు కావాలని.. చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రావాలంటే గోదావరి నీటిని తరలించాలని రేవంత్ అన్నారు. విభజన చట్టంలో పోలవరానికి మాత్రమే అనుమతి ఉందని.. బనకచర్ల అనేది పోలవరానికి అనుబంధ ప్రాజెక్టు అని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ అభిప్రాయం తప్పక తీసుకోవాల్సిందే అని స్పష్టం చేశారు. 2016, 2018లో ఎపి సర్కారు రెండు జివోలు ఇచ్చిందని.. జివోల ఆధారంగా వ్యాప్కోస్ 150 పేజీల నివేదిక ఇచ్చిందని అన్నారు. గోదావరి-పెన్నా అనుసంధానంలో బనకచర్ల ఒక భాగమని పేర్కొన్నారు. 86 రోజుల్లో 400 టిఎంసిలు తరలించేలా బనకచర్లను డిజైన్ చేశారని.. గోదావరిలో 968 టిఎంసిలు వాడే వెసులుబాటు తెలంగాణకు ఉందని.. కేటాయించింది వాడుకునేందుకు అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. అందుకే ఈ వివాదమని.. కోర్టుకు వెళ్లడం కంటే ముందుగా చర్చించుకోవడం మంచిదని.. వివాదం పరిష్కారానికి ఎలాంటి డెడ్‌లైన్ లేదని అన్నారు.

# యోగాతో యోగ్యత వస్తుంది

- ఎల్బీ స్టేడియం యోగాలో వెంకయ్యనాయుడు
- కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తదితరులు

/హైదరాబాద్,జూన్ 20 :యోగా చేస్తే యోగ్యులు అవుతారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలిపారు. ఎల్బి స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా వెంకయ్యనాయుడు మాట్లాడారు. మానసిక శక్తులను ఏకం చేసేది యోగా అని ప్రశంసించారు. విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పమని స్పష్టం చేశారు. యోగాకు మతం లేదు జాతి లేదని, యోగా మన జీవన విధానమని తెలియజేశారు. ప్రపంచంలోనే అద్భుత సాహసం ఆపరేషన్ సింధూర్ అని కొనియాడారు. ఒకే భూమి? ఒకటే ఆరోగ్యం కోసం యోగ అని అనే సంకల్పంతో ఈ ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని, మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారని, విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించుకోవాలని, యోగ మార్గాన్ని అనుసరించవలసిందిగా వెంకయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, వెంకయ్యనాయుడు..కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ,



సినీనటులు కుష్బూ, మీనాక్షి చౌదరి హాజరయ్యారు.

# కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరాం

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,జూన్ 20: మాజీ ఎమ్మెల్సీ, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి వ్యాఖ్యలపై నివేదిక కోరామని, డీసీసీ పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక స్పందిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కొండా మురళి పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే సంబంధం లేని పంచాయతీ ఎన్నికలపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడటం సరికాదని ఆయనకు సూచించినట్టు తెలిపారు. న్యాయస్థానంలో ఉన్న అంశంపై పొంగులేటి మాట్లాడటంపై తాను అభ్యంతరం వ్యక్తం చేసినట్టు వివరించారు. పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు మాట్లాడిన మాటలే తప్ప వేరే ఉద్దేశం కాదని పొంగులేటి చెప్పినట్లు వివరించారు. న్యాయస్థానం తీర్పు తర్వాతనే పంచాయతీ ఎన్నికలు ఉంటాయని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా తమ పరిధిలో లేని అంశాలను మాట్లాడవద్దని సూచించారు. ఇతరుల శాఖల్లో ఎవరూ జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారు. విధానపరమైన అంశాల విషయంలో పార్టీపరంగా చర్చించి, మంత్రి మండలిలో నిర్ణయం తీసుకున్న అంశాలపై మాట్లాడితే ఎలాంటి అభ్యంతరం ఉండదని వివరించారు. అలా కాకుండా అంతర్గతంగా మాట్లాడుకున్న అంశాలను మీడియాతో మాట్లాడవద్దని మాత్రమే తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో తానే అభ్యర్థిని అని అజహరుద్దీన్ మాట్లాడటంలో తప్పు లేదన్న మహేశ్‌కుమార్‌గౌడ్..



గతంలో పోటీ చేసినందున తిరిగి తననే పోటీలో నిలుపుతారన్న భావనతో చెప్పి ఉంటారని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలన్న కృతనిశ్చయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు వివరించారు.

# పోలవరంతో భద్రాచలం మునక

(మొదటి పేజీ తరువాయి)

మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంత మవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని... బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. పురుషో త్తమప ట్నం, గుండాల, ఎటపాక, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామపంచాయతీ లను వెనక్కి ఇవ్వాలి. 25న ప్రగతి ఎజెండా పేరిట 4 రాష్ట్రాల సీఎంలతో ప్రధానమంత్రి మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఆ ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణకు ఇస్తున్నట్లు ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు.

## మరోమారు సిట్ కార్యాలయానికి ప్రభాకర్ రావు

- సుదీర్ఘంగా విచారించిన అధికారులు

హైదరాబాద్,జూన్ 20:ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును శుక్రవారం కూడా సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. జూబ్లీహిల్స్ పీఎస్‌లోని సిట్ కార్యాలయంలో 8 గంటలకు పైగా ప్రశ్నించారు. ఇప్పటికే ఈనెల 9, 11, 14, 19 తేదీల్లో విచారించిన సిట్

# కెసిఆర్ హయాంలో మరో అక్రమం

- సిఎం, మంత్రుల ఆదాయపన్ను చెల్లింపులు
- ప్రత్యేకంగా 917 జీవో విడుదల



హైదరాబాద్,జూన్ 20: బిఆర్ఎస్ హయాంలో జరిగిన మరో అక్రమం వెలుగులోకి వచ్చింది. సలహాదారులకు సంబంధించిన ఐటి చెల్లింపును ప్రభుత్వ ఖజానానుంచే చేయడం బయట పడింది. ఆనాటి సిఎం కెసిఆర్ ఆదేశాలతో ప్రత్యేక జీవో విడుదల చేశారు. ఎక్కడైనా ఉద్యోగికి ప్రభుత్వం లేదా పనిచేస్తున్న సంస్థ జీతం ఇస్తుంది. దానిపై కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను విధిస్తుంది. కానీ కేసీఆర్ గవర్న్ మెంట్ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులకు జీతం ఇవ్వడం తోపాటు వారు కట్టాల్సిన ఐటీని కూడా ప్రభుత్వమే కట్టడం హాట్ టాపిక్ గా మారింది. ఇందుకోసం బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్ సర్కారు ఏకంగా ఓ జీవోనే జారీ చేసింది. ఆ జీవోను రహస్యంగా ఉంచడం గమనార్హం. 2016 మార్చి 25వతేదీన జీఓ ఆర్టీ నంబరు 917 ను రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ప్రకారం ప్రజాధనంతో సీఎం, మంత్రుల ఐటీ చెల్లింపులకు ప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిధుల కొరతతో నీరసించినా.. సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ మాత్రం ప్రభుత్వం కడుతూనే ఉంది. 2015-16 వ సంవత్సరానికి గాను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి సలహాదారులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆదాయపు పన్ను కింద రూ.22.51లక్షలు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ చెల్లించింది. 2016వ సంవత్సరంలో అప్పటి సీఎం కేసీఆర్ ఆదాయపు పన్ను కింద రూ. 15.39 లక్షలు వెచ్చించారు.అప్పటి ప్రభుత్వ సలహాదారులు ఆర్ విద్యాసాగర్ రావు రూ.79 వేలు, ఏకే గోయల్ రూ.2.5 లక్షలు, ఎం రామ లక్ష్మణ్ కు రూ.93వేలు, బీవీ పాపారావుకు రూ.24వేలు, కేవీ రమణాచారికి రూ. రూ.27 లక్షలు, జీఆర్ రెడ్డికి రూ.75 వేలు, అప్పటి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఐటీ చెల్లింపులకు రూ. 1.6 లక్షల ప్రజాధనాన్ని రాష్ట్రప్రభుత్వం వెచ్చించింది. ఇతర రాష్ట్రాల్లో సీఎం, మంత్రులు, సలహాదారుల ఐటీ చెల్లింపులు ప్రజాధనంతో చేయడం లేదు. తెలంగాణలోనే ఇది ఇంప్లిమెంట్ కావడం గమనార్హం. మంత్రుల ఐటీ చెల్లింపులు చేయరాదని హర్యానా, మధ్య ప్రదేశ్, పంజాబ్,

# ఆర్టీఏలో కమాండ్ కంట్రోల్ సెంటర్

## ఇకపై ఈజీగా ప్రజా రవాణా వాహనాల ట్రాకింగ్!

**హైదరాబాద్, జూన్ 20 :** ప్రజా రవాణాలో భాగమైన పలు వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టేందుకు.. పోలీస్ కమాండ్ కంట్రోల్ తరహాలో ఆర్టీఏలో (%=ూ%) కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఖైరతాబాద్‌లోని రవాణా కమిషనర్ కార్యాలయంలో ఈ సెంటర్ ఏర్పాటుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. మహిళా ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రతిపాదించారు. దీంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు, దాని పర్యావసానాలపై రవాణాశాఖ దృష్టి సారించింది. 'వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ వ్యవస్థ' ద్వారా వాహనాల కదలికలను ఈ కమాండ్ కంట్రల్ సెంటర్ నుంచి నమోదు చేస్తారు. ఏవైనా ఇబ్బందిరకర పరిస్థితులు తలెత్తినప్పుడు ఆ వివరాల ఆధారంగా చర్యలు తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది. అలాగే ప్రయాణికుల భద్రతకు ప్రమాదం వాటిల్లినట్లు తెలిసినా వెంటనే



అప్రమత్తమయ్యేందుకు అవకాశం ఉంటుందని ఆర్టీఏకు చెందిన అధికారులు చెప్పారు. ఆర్టీసీ బస్సులతోపాటు, ప్రైవేట్ బస్సులు, వ్యాన్లు, క్యాబ్లు, మ్యాక్సిక్యాబులు, మినీబస్సులు తదితర అన్ని కేటగిరీలకు చెందిన వాహనాలను ఆర్టీఏ నిఘా చట్రంలోకి తేనున్నారు. రవాణాశాఖలో నమోదైన ప్రతి ప్రజారవాణా వాహనాన్ని ఈజీగా ట్రాక్ చేసేందుకు ఈ సెంటర్ పని చేస్తుందని అధికారులు అంటున్నారు.అయితే, వాహనాలు తయారు చేసే సమయంలోనే వాటికి తప్పనిసరిగా జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం కలిగిన డివైజ్‌లను ఏర్పాటు చేసేలా ప్రణాళికలు, ఆదేశాలు రూపొందిస్తున్నామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇప్పటికే కొన్ని రేటగిరీలకు చెందిన వాహనాలకు ఈ జీపీఎస్ ట్రాకింగ్ డివైజ్‌లు ఉన్నాయి. పాత వాహనాలకు కూడా ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాలపై చర్చలు జరుగుతున్నాయని, ఈ అంశంలో సాధ్యాసాధ్యాలపై రవాణాశాఖ మంత్రి నేతృత్వంలో, ఉన్నతాధికారులతో కలిసి ఓ నిర్ణయం తీసుకుంటామని ఆ అధికారి తెలిపార

## బస్సులో 5 కోట్ల ఖరీదైన డ్రగ్స్ సీజ్..

## ఓ మహిళ అరెస్టు

**ముంబై :** ఢిల్లీ నుంచి ముంబై వెళ్తున్న బస్సు నుంచి సుమారు 5 కోట్ల ఖరీదైన మాదకద్రవ్యాలను సీజ్ చేశారు. నైజీరియాకు చెందిన మహిళ నుంచి ఆ డ్రగ్స్‌ను డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎవరి కోసమైతే డ్రగ్స్ తీసుకెళ్తున్నారో, ఆ వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. బస్సులో దొరికిన డ్రగ్స్‌లో మెటాంఫెటమైన్ ఉన్నది. నిషేధిత వస్తువులను.. ఫుడ్ ప్యాకెట్లలో పెట్టి తీసుకెళ్తున్నారు. ఓట్స్, జూస్ టెట్రా ప్యాకెట్లలో డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా.. ఢిల్లీ నుంచి వస్తున్న బస్సును డీఆర్ఐ అధికారులు అడ్డగించారు.ముంబైకి 50 కిలోమీటర్ల దూరంలోనే ఆ బస్సును తనిఖీ చేశారు. మహిళ నుంచి 2.56 కేజీల మెటాంఫటమైన్‌తో పాటు 584 గ్రాముల ఎక్స్‌టసీ ట్యాబెట్లను స్వాధీనం చేసుకున్నారు.




ఈ రెంటింటి విలువు 5 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. సాధారణంగా రేవ్ పార్టీల్లో మెటాంఫటమైన్, ఎక్స్‌టసీ ఎక్కువగా వాడుతుంటారు. నార్కోటిక్ డ్రగ్స్ చట్టం ప్రకారం నైజీరియా మహిళను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసులో విచారణ కొనసాగుతున్నది.

# వారి సహాయంతో ట్రాఫిక్ సమస్యలకు చెక్ అంటున్న సీపీ

**హైదరాబాద్, జూన్ 20:** హైదరాబాద్ ట్రాఫిక్ యాక్షన్ ప్లాన్‌ను సీపీ సీవీ ఆనంద వివరించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ఏడాది వరకు సిటీలో 17 నుంచి 18 కిలో మీటర్ స్పీడ్ ఉండేదని.. ఇప్పుడు 24 నుంచి 25 వరకు యావరేజ్ స్పీడ్ పెరిగిందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఎంతో కష్టపడితే ఈ ఫలితాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. రోజుకు 1600 వాహనాలు పెరుగుతున్నాయన్నారు. ఒక్క రోజుకు మూడు కమిషనరేట్ పరిధిలో 91 లక్షల వాహనాలు రోడ్డుపై ఉంటున్నాయని తెలిపారు. ఆపరేషన్ రోప్ వల్ల మంచి ఫలితాలు వచ్చాయని... ఇంకా దాన్ని బలోపేతం చేస్తామని వెల్లడించారు.వీఐపీ మూమెంట్‌పై ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ముఖ్యమంత్రే తన మూమెంట్ సమయంలో ఎక్కువ సమయం ట్రాఫిక్ ఆపవద్దని ఆదేశాలు ఇచ్చారని. దీంతో తమకు చాలా ఆనందంగా అనిపించిందన్నారు. 80 శాతం హైదరాబాద్‌లో సిగ్నల్స్ ఆటో మోడ్ నడుస్తుందని... దీని వలన ట్రాఫిక్ త్వరగా క్లియర్ అవుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలపై జరిమానాల్లో సంఖ్య ప్రాధాన్యత కాకుండా..



క్వాలిటీపై దృష్టి పెట్టి జరిమానాలు విధిస్తున్నామని.. దీంతో ట్రాఫిక్ జరిమానాలు తగ్గాయన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్‌ను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని సీపీ తెలిపారు.హైదరాబాద్ ట్రాఫిక్ వ్యవస్థను మరింత చక్కదిద్దేందుకు గూగుల్ కంపనీ సహాయం తీసుకుంటున్నామన్నారు. గూగుల్ మ్యాప్స్‌తో పాటు టెక్నికల్‌గా గూగుల్ సపోర్ట్ చేస్తుందని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ సిబ్బంది తక్కువగా ఉండడం వలన ట్రాఫిక్ మార్షల్ సిస్టంను తీసుకొస్తున్నామని.. కార్పొరేట్ రెస్పాన్స్‌బులిటీ కింద వారే నియమించుకోవాలన్నారు. ట్రాఫిక్ మార్షల్‌కు తాము ట్రెనింగ్ ఇచ్చి ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి వారిని ఉపయోగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ అసిస్టెంట్‌లుగా విధులు నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్లు బాగా పని చేస్తున్నారని.. మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.వచ్చే వర్షా కాలం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూమెంట్‌పై ప్రణాళికాబద్ధంగా హైడ్రా, జీహెచ్ఎంసీ, పోలీస్ సమన్వయంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. నగరంలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు న్యూసెన్స్ చాలా ఎక్కువ ఉందని.. దానిపై కూడా వారి యాజమాన్యాలతో మీటింగ్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

## 'గుండు సూది మొనపై ఒంటికాలుతో యోగాసనం వేస్తున్న మహిళ'





**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు, డాక్టరేట్ గ్రహీత, గిన్నిస్ వరల్డ్ రికార్డు హెూల్డర్ గుర్రం దయాకర్ యోగా గురించి అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఇంటర్నేషనల్ యోగా డేకు హాజరవుతుంటారు. ఈ సందర్భంగా ఒక ప్రత్యేకమైన సూక్ష్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంటారు .ఈ ఏడాది యోగా డే కోసం 'గుండు పిన్నుపై ఒంటికాలుతో నిలబడి బ్యాలెన్సింగ్ యోగాసనం వేస్తున్న మహిళ' విగ్రహాన్ని రూపొందించారు. ఈ విగ్రహం తయారీకి గుండు పిన్ను, మైనం, పెన్సిల్ కలర్స్ వినియో గించాడు. విగ్రహం తయారీకి 10 గంటల సమయంపట్టిందనిడాక్టర్‌గుర్రం దయాకర్ చెప్పారు.

# ఆ అయిదు పంచాయితీలు తిరిగి ఇవ్వాల్సిందే - ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్** – పోలవరం ప్రాజెక్టు (–) కారణంగా ముంపునకు గురవుతున్న ఐదు గ్రామ పంచాయతీలను– తిరిగి తెలంగాణకు అప్పగించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత –డిమాండ్ చేశారు. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించ తలపెట్టిన 'ప్రగతి ఎజెండా' సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేయాలని ఆమె కోరారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నేడు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత ఈ మేరకు డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్వహణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడే తాము వ్యతిరేకించామని కవిత గుర్తుచేశారు. అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించి ప్రాజెక్టును ఆపేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించిందని ఆమె అన్నారు.ఈ నెల 25న ప్రగతి ఎజెండా పేరిట ఏపీ, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్ గడ్ సీఎంలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న సమావేశంలో ఈ అంశాన్ని చర్చించాలని, ఐదు గ్రామాలను వెనక్కి తీసుకొచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత అన్నారు. కరకట్టల ఎత్తు పెంచుకుంటేనే భవిష్యత్తులో కూడా ఐదు గ్రామాలకు రక్షణ ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



లేదంటే ఎప్పుడైనా భారీ వరదలు వస్తే అన్ని గ్రామాలు మునిగిపోతాయన్నారు. పోలవరం వల్ల భద్రాచలం ప్రాంతానికి శాశ్వత ముంపు ఏర్పడిందన్నారు. ఏపీలో కలిపిన పురుషోత్తపట్నంలో భద్రాచలం రాములవారి మాన్యం వెయ్యి ఎకరాలు ఉందని, ఆ వెయ్యి ఎకరాల దేవుడి మాన్యం ఆంధ్రాకు పోయిందన్నారు. దేవుడేమో తెలంగాణలో ఉన్నాడని.. అక్కడ పట్టించుకునే పరిస్థితి లేక దేవుడి మాన్యం అన్యాక్రాంతమవుతోందన్నారు. దేవుడి మాన్యాన్ని పరిరక్షించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. పోలవరం ముంపుపై సంయుక్త సర్వే నిర్వహించాలని కవిత అన్నారుఅయిదు పంచాయితీల కోసం కోర్టుకు వెళతాం ..ఆ అయిదు పంచాయితీల కోసం అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నంలో తెలంగాణ జాగృతి సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు. 2014లో ప్రధాని మోదీ మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలో ఏడు మండలాలను ఏపీలో కలపడానికి ఆర్డినెన్స్‌ను ఆమోదించి తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. ఆ ఏడు మండలాలను అన్యాయంగా ఏపీలో కలిపారన్నారు. లోయర్ సిలేరు విద్యుత్తు ప్రాజెక్టును కూడా ఏపీకి అప్పజెప్పారని%ా% బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసి చంద్రబాబు ఏడు మండలాలను తీసుకున్నారని విమర్శించారు. ఇది విభజన చట్టానికి, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని అప్పుడే పార్లమెంటులో మేము గళమెత్తామన్నారు. కేసీఆర్ బంద్‌కు పిలుపునిచ్చినా కేంద్రానికి చీమకుట్టినట్టుగా లేదన్నారు. పోలవరం స్పిల్ వే సామర్థ్యాన్ని 50 లక్షల క్యూసెక్కులకు పెంచుకోవడం వల్ల తెలంగాణకు బ్యాక్ వాటర్ సమస్య ఏర్పడుతుందని, భద్రాచలం రామాలయం మునిగిపోయే ప్రమాదంలో ఉందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు

## కొత్తగూడలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి కృషి చేస్తా.. 'నమస్తే' కథనానికి స్పందన

**కందుకూరు, జూన్ 20 :** కొత్తగూడ గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు సూపర్వైజర్ ఇందిర తెలిపారు. ఈ విషయంలో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈనెల 19వ తేదీన నమస్తే తెలంగాణ దినపత్రికలో కొత్తగూడలో అంగన్వాడి సొంత భవనం ఏర్పాటు చేయాలి, శిథిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాల్, అవస్థలు పడుతున్న విద్యార్థులు అనే కథనానికి సూపర్వైజర్ ఇందిర స్పందించారు. ఈ క్రమంలో ఇందిర అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి టీచర్ సరస్వతితో పాటు పిల్లలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం బీసీ కమ్యూనిటీ హాల్ రేకుల షెడ్డును పరిశీలించి,



ఆటస్థలం, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు .ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. త్వరలో నిధులను మంజూరు చేయడానికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. పక్కా భవనం నిర్మాణం చేపట్టినట్లయితే ఎలాంటి సమస్యలు ఉండవని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తల్లోజుసరస్వతివివిధగ్రామాలటీచర్లుపాల్గొన్నార

# గజ్వేల్?లో 3500 ఇండ్లు.. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ : మంత్రి వివేక్

**ఉమ్మడి మెదక్ బ్యూరో :** గజ్వేల్ సెగ్మెంట్లో 3500 ఇండ్లు నిర్మిస్తామని, రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గజ్వేల్? పట్టణంలోని బింగి ఎల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా గజ్వేల్ శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహాల 2వ విడుత 2938మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ హయాంలోనే పేదలకు భూమి పంపిణీ, ఇపుడు కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన నడుస్తోందన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. గరీబీ హఠావో నినాదంతో పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వారం పది రోజుల్లో అందరికీ రైతు భరోసా నిధులు జమ అవుతాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా



సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామన్నారు.పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారన్నారు. కోవిడ్ సమయంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. రూ.10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. అంతకంటే ఎక్కువ ఖర్చు అయితే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇస్తున్నామన్నారు. రూ.900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చామన్నారు.జిల్లా కలెక్టర్ కే.హైమవతి మాట్లాడుతూ సొంతింటిని కలిగి ఉండడం ప్రజలందరికీ కల అన్నారు. ఆ కలను నెరవేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ ఇండ్లను ఆరు నెలల్లో పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, గాజ్వెల్ ఆర్డీఓ చంద్రకళ, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గాజ్వెల్ ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, కుకునూరుపల్లి ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంతో లీకేజీ.. క్లాస్‌రూమ్‌లో గొడుగులు పట్టుకుని పాఠాలువిన్న విద్యార్థులు



**పశ్చిమ బెంగాల్**లో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. భారీ వర్షం కారణంగా ఓ పాఠశాల క్లాస్ రూమ్ లీకవుతుండటంతో విద్యార్థులు (గొడుగులు పట్టుకుని పాఠాలు విన్నారు. ఉపాధ్యాయులు సైతం గొడుగులు (పట్టుకునే పాఠాలు బోధించారు. ఈ ఘటన హుగ్లీ జిల్లాలో చోటు చేసుకుంది.గత వారంరోజులుగా బెంగాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు హుగ్లీలోని ప్రాథమిక పాఠశాల మొత్తం లీకవుతోంది. మూడు తరగతి గదులు మినహా మిగతావాటన్నింటిలోనూ వర్షం నీరు కారుతోంది. దీంతో విద్యార్థులు గొడుగుల సాయంతో పాఠాలు విన్నారు. ఇందుకు సంబంధించిన ఉపాధ్యాయులు సైతం గొడుగులు (పట్టుకునే పాఠాలు బోధించారు. ఈ ఘటన హుగ్లీ జిల్లాలో చోటు చేసుకుంది.గత వారంరోజులుగా బెంగాల్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఫొటో ప్రస్తుతం వైరల్ అవుతోంది. 1972లో స్థాపించిన ఈ పాఠశాల నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరింది. కేవలం మూడు గదులు మాత్రమే పనిచేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. అవి కూడా పేలవమైన స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

**ఉప్పల్, జూన్ 20 :** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి బ్యాడ్జిలను, ప్లేట్లను పంపిణీ చేశారు.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవరపరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు



అందిస్తున్నామని చెప్పారు. అలాగే క్రీడా సామాగ్రి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికం అందజేస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పైచదువులు చదవలేని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్‌ది అని ఆయన తెలియజేశారు. రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 5000 విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్: హిమంత



**గౌహతి:** అస్సాంలో సుమారు 5000 విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్ అయ్యాయని సీఎ) తెలిపారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు ముందు విదేశీ ఫేస్‌బుక్ ఖాతాలు వెలుగులోకి రావడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం డిస్పూర్‌లోని లోక్ సేవా భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 5,000 ఫేస్‌బుక్ ఖాతాలు అకస్మాత్తుగా యాక్టివ్ అయ్యాయని తెలిపారు. ఇవి ఒక నిర్దిష్ట సమాజానికి సంబంధించినవి అని చెప్పారు. ఈ ఫేస్‌బుక్ ఖాతాలు ఎక్కువగా భారత్ బయట నుంచి నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రధానంగా అస్సాం ఎన్నికలకు సంబంధించిన కంటెంట్‌ను షేర్ చేయడంతోపాటు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు.కాగా, ఈ కొత్త ఫేస్‌బుక్ ఖాతాల విశ్వసనీయత కోసం ఐఐటీ గౌహతిని తమ లొకేషన్‌గా పేర్కొన్నారని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. వీటిని చెక్ చేయగా అలాంటి వ్యక్తులు అక్కడ లేరని తెలిసిందన్నారు. రెండు ఫేస్‌బుక్ ఖాతాలు బంగ్లాదేశ్, పాకిస్థాన్‌కు చెందినవిగా గుర్తించినట్లు చెప్పారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు తప్పుడు గుర్తింపు, అడ్రస్ వినియోగిస్తున్నారని ఆరోపించారు. కొత్తగా సృష్టించిన ఈ ఫేస్‌బుక్ ఖాతాలతోపాటు వాటి వెనుక ఉన్న వ్యక్తులపై ప్రభుత్వం నిఘా పెట్టిందన్నారు.

# సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా : హరీశ్‌రావు



**హైదరాబాద్ :** సన్న వడ్ల బోనస్ కూడా బోగస్ అయింది.. సన్న వడ్ల బోనస్‌పై సన్నాయి నొక్కులేనా అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. యాసంగిలో సన్నాల కొనుగోలు పూర్తయినా రూ. 1,161 కోట్లు బోనస్ ఇంకా విడుదల చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. 4.01 లక్షల మంది రైతుల నుంచి 23.22 లక్షల టన్నుల సన్నాలు సేకరించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా బోనస్ చెల్లించలేదు. రాష్ట్రంలో పొద్దు తిరుగుడు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. సన్ ఫ్లవర్ కొనుగోలు పూర్తయి 75 రోజులు దాటినా కూడా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి అద్దం పడుతున్నది. ఒక సిద్దిపేట జిల్లాలోనే 50 శాతం రైతులకు డబ్బులు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సన్‌ఫ్లవర్ రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వేస్తామని ప్రగల్బాలు పలికిన మంత్రి గారు. రెండు నెలలు దాటినా ఇప్పటికీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడం శోచనీయం. వెంటనే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 1,116 కోట్ల సన్నాల బోనస్ డబ్బులతో పాటు సన్ ఫ్లవర్ రైతులకు పంట కొనుగోలు డబ్బులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతులను గోస పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారింది. ప్రతీచోట రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు అబద్ధపు హామీలు, గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన మీరు, పాలన కూడా అదే అబద్ధాలతో నడిపిస్తున్నారు. అడుగడుగునా ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం బయటపడుతోంది. రుణమాఫీ 50 శాతం రైతులకి కూడా అందలేదు. పోయిన వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టారు. యాసంగిలో రైతు భరోసా సగం మందికి కూడా ఇవ్వలేదు. ఎన్నికల ముందు 15 వేల రైతు భరోసా అని చెప్పి మాట తప్పి 12,000కి పరిమితం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదు. రైతు కూలీల పరిస్థితి అయితే అధోగతే. ఎన్నికల హామీల్లో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి రైతులను మభ్యపెట్టి ఇప్పుడేమో సన్నాలకి పరిమితం చేసి ఆ సన్నాలకు కూడా ఎగనామం పెట్టారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా, యాసంగిలో కొనుగోలు చేసిన సన్నాలకు ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం బోనస్ చెల్లించకపోవడం రైతులను వంచించడమే. ఎంతో కష్టపడి పంట పండించినా, అది ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారుల పాలవుతోంది. కొనుగోలు చేసిన పంటలకు డబ్బులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం రైతులను మరింత దయనీయ స్థితికి నెడుతున్నది. యాసంగిలో బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే తప్ప కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాని దుస్థితి. ఈ ప్రభుత్వ చేతగానితనం, నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు.పంట పెట్టుబడి సహాయం అందించడంలో వైఫల్యం. పండించిన పంటకు గిట్టుబాటు ధర కేటాయించడంలో వైఫల్యం. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో వైఫల్యం. ధాన్యం కొనుగోలు చేయడంలో వైఫల్యం. కొన్న ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో వైఫల్యం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే రాష్ట్రంలో కొనుగోలు చేసిన సన్ ఫ్లవర్ పంటకు డబ్బులు విడుదల చేయాలని, అదేవిధంగా సన్నాలకు బోనస్ డబ్బులు కూడా విడుదల చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కోదాడలో ఘనంగా మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు



**కోదాడ, జూన్ 20 :** రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మంత్రి ఉత్తమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.స్థానిక ప్రభుత్వ దవాఖానాలో మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నంబాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగా థియేటర్ ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ బషీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సీహెచ్ శ్రీనివాసరావు, రహీం, గంధం యాదగిరి, షాబుద్దీన్, కారింగుల అంజన్‌గౌడ్, బాజాన్, చక్కర చిన్నపరెడ్డి, నీల సత్యనారాయణ, జయప్రకాశ్, బ్రహ్మయ్య, వెంపటి మధుసూదన్, డాక్టర్ దశరథ, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల్లో పని చేసే మహిళా ప్రొఫెసర్ల సమస్యలు పరిష్కరించాలి..




**హైదరాబాద్, జూన్ 20 :** మహిళా ప్రొఫెసర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడికల్ కాలేజీ మహిళా ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలనలో మెడికల్ కాలేజీ మహిళా ప్రొఫెసర్ల మొర ఎవరూ ఆలకించడం లేదని వాపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు రాగానే మాండేటరీ ట్రాన్స్‌ఫర్లు అంటూ ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీల ప్రొఫెసర్లను చెట్టుకు ఒకరిని పుట్టకు ఒకరిని ట్రాన్స్‌ఫర్ చేశారని తెలిపారు.గత 4-11 సంవత్సరాలుగా మహబూబ్ నగర్, నిజామాబాద్, అదిలాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జగిత్యాల, నల్గొండ మెడికల్ కాలేజీల్లో, ఒకే చోట పని చేస్తున్న ప్రొఫెసర్లను హెల్త్ సెక్రటరీ, ఆరోగ్య శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తమ భర్తలు మానసికంగా వేధిస్తున్నారని, ట్రాన్స్‌ఫర్లు లేని ఉద్యోగం ఏంటని అని అవహేళన చేస్తున్నారని వాపోయారు. మహిళా ప్రొఫెసర్లు ఉదయం పది గంటల నుండి రాత్రి 7:30 వరకు హెల్త్ సెక్రటరీ ఆఫీస్ ముందు నిలబడినా అపాయింట్ మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు.మహిళా ప్రొఫెసర్లు మనం ప్రజా పాలనలో ఉన్నామా లేక తాలిబన్ల పాలనలో ఉన్నామా అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య శాఖ మంత్రికి విన్నవించినా ఫలితం లేదని తెలిపారు. మిగతా చాలా శాఖల్లో బదిలీలు అవసరం లేకపోవచ్చు, కానీ మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లకు మాత్రం బదిలీలు అత్యవసరమన్నారు.

# సిద్దిపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్



**సిద్దిపేట జిల్లా:** పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం (%జశీఅస్త్రతీవం +శీఙ%) కృషి చేస్తోందని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి (%వీఱఅఱర్‌వతీ ఎఱజవని ఎవఅఙ్ఘంఝఎం%) తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికి తమ ప్రభుత్వం రూ.5లక్షలు ఇస్తోందని అన్నారు. సిద్దిపేట జిల్లాకు 12వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని చెప్పారు. ప్రతి గ్రామంలోని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. పేదరికాన్ని దూరం చేయాలని ఇందిరాగాంధీ గరీబ్ హటావో పేరుతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ పేదలకు మంచి చేయాలనే 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నారని పేర్కొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి.ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని తెలిపారు మంత్రి వివేక్ వెంకటస్వామి.తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు మంత్రి వివేక్ వెంకటస్వామి.అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి.పేదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్ధిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# జలమండలి ఎండీ అశోక్ కుమార్ రెడ్డితో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భేటీ



**చర్లపల్లి, జూన్ 20 :** ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో జలమండలి ఎండీ అశోక్ కుమార్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టాలో వాటర్ బిల్స్ అధికంగా వస్తున్నాయని, నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అశోక్‌కువార్‌రెడ్డికి వివరించాం౪.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చర్లపల్లి డివిజన్ మోడీ విస్టాలో వాటర్ బిల్స్ అధికంగా రావడంతో పాటు బిల్లులు ఇష్టారాజ్యంగా వేస్తున్నారని ఎండీ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పదించారు. సమస్యను పరిష్కారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన దశలవారిగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో మంచినీటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సినీయర్ నాయకుడు నేమూరి మహేశ్‌గౌడ్, మోడి విస్టా సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కాలనీవాసులు వీరబ్రహ్మాచారి, కృష్ణారావు, నర్ర వీరభద్రరావు, భాస్కర్, భరణి తదితరులు పాల్గొన్నారు.

# రోగి అయిన బాలికపై డాక్టర్ అత్యాచారం..

## వైద్య విద్యార్థినిపై లైంగికదాడికి మరో వ్యక్తి యత్నం




**భోపాల్:** రోగి అయిన మైనర్ బాలికపై డాక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు.అదే ప్రైవేట్ మెడికల్ కాలేజీ హాస్టల్‌లోకి రాత్రివేళ చొరబడిన వ్యక్తి వైద్య విద్యార్థినిపై లైంగికదాడికి యత్నించాడు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఒకే రోజు ఈ రెండు సంఘటనలు జరిగాయి. దేవాస్ జిల్లాలోని ఉజ్జయిని రోడ్‌లో అమల్తాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రైవేట్ హాస్పిటల్ ఉన్నది. రెండు నెలల కిందట 17 ఏళ్ల బాలిక తన తల్లిదండ్రులతో కలిసి వైద్య చికిత్స కోసం 35 ఏళ్ల డాక్టర్ రూపమ్ జైన్‌ను సంప్రదించింది.కాగా, జూన్ 17న మెడికల్ చెకప్, కౌన్సెలింగ్ కోసం బాలికను ఆ ప్రైవేట్ ఆసుపత్రికి డాక్టర్ రూపమ్ జైన్ పిలిపించాడు. ఆ తర్వాత క్యాంపస్‌లోని తన నివాసానికి ఆమెను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో డాక్టర్ రూపమ్ జైన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే డాక్టర్ జైన్‌పై కొన్ని ఫిర్యాదులు రావడంతో జూన్ 5న అతడ్ని తొలగించినట్లు ఆ ప్రైవేట్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు.మరోవైపు జూన్ 17న రాత్రివేళ అదే మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోని లేడీ హాస్టల్‌లోకి ఒక వ్యక్తి ప్రవేశించాడు. ఒక రూమ్‌లో నిద్రిస్తున్న ఎంబీబీఎస్ విద్యార్థినిని కత్తితో బెదిరించి అత్యాచారానికి ప్రయత్నించాడు. అయితే సొమ్మసిల్లినట్లు ఆమె నటించింది. తాగు నీరు ఇవ్వాలని అడిగింది. ఆ వ్యక్తి వాటర్ తెచ్చేందుకు వెళ్లగా వైద్య విద్యార్థిని ఆ గది నుంచి బయటకు పరుగెత్తింది. మిగతా వారిని ఆమె అప్రమత్తం చేయగా అతడు తప్పించుకుని పారిపోయాడు. ఈ సంఘటనపై మెడికల్ స్టూడెంట్స్ నిరసన తెలిపారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించాలి.. జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



**సారంగాపూర్, జూన్ 20 :** క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన చికిత్స అందేలా సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్సను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అందిస్తామని అన్నారు. ప్రభుత్వం నుండి అందే అటువంటి సహాయ సహకారాలను అందేలా చూస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఇంపాక్ట్ ఇండియా సంస్థ ద్వారా చేపట్టడం జరిగిందిని, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం క్షయ వ్యాధి 2030 సంవత్సరం వరకు లేకుండా చూడాలనేదే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైద్యాధికారి రాధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహాయ కేంద్రం వద్ద ఇజ్రాయెల్ కాల్పులు.. 23 మంది పాలస్తీనియన్లు మృతి



**గాజా ఇజ్రాయెల్** మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. తాజాగా సహాయ ట్రక్కుల కోసం ఎదురుచూస్తున్న వారిపై ఇజ్రాయెల్ కాల్పులు జరిపింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో పాలస్తీనియన్లు మరణించారు.గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సెంట్రల్ గాజాలోని సహాయ పంపిణీ కేంద్రం సమీపంలో సహాయ ట్రక్కుల కోసం ఎదురు చూస్తున్న వారిపై కాల్పులు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ దాడిలో 23 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. 100 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా, గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం మొదలైన విషయం తెలిసిందే. 20 నెలల నుంచి జరుగుతున్న ఈ గాజా పోరులో ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియన్ల సంఖ్య 50 వేలు దాటింది. ఈ యుద్ధంలో 55,104 మంది మరణించినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో సగానికిపైగా మహిళలు, బాలలు ఉన్నట్లు తెలిపింది. సుమారు 1,24,901 మంది గాయపడినట్లు పేర్కొంది. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలు తెలిపాయి.

## హైవేపై కారును ఈడ్చుకెళ్లిన లారీ.. తర్వాత ఏం జరిగిందంటే?



**భోపాల్:** హైవేపై వెళ్తున్న కారు లేన్ మారేందుకు ప్రయత్నించింది. వేగంగా దూసుకొచ్చిన లారీ, ఆ కారును ఢీకొట్టింది. వంద మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లింది. అదృష్టవశాత్తు కారులో ఉన్న వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని మంద్‌సౌర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 20న భావ్‌గఢ్ ఫాంటే సమీపంలోని మోవ్-నీముచ్ హైవేపై రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న లారీ లేన్ మారుతున్న కారును ఢీకొట్టింది. సుమారు వంద మీటర్ల దూరం వరకు ఆ కారును ఈడ్చుకెళ్లింది.కాగా, రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారాలో నివసించే శ్యామ్ సుందర్ లోహర్ ఆ కారును డ్రైవ్ చేస్తున్నాడు. స్నేహితుడితో కలిసి రత్లాంకు కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే కారును కొంతదూరం లారీ ఈడ్చుకెళ్లినప్పటికీ అందులో ఉన్న శ్యామ్ సుందర్, అతడ్ని స్నేహితుడు అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. కారుకు కొంత నష్టం వాటిల్లింది.మరోవైపు ఈ రోడ్డు ప్రమాదంపై లారీ, కారుకు చెందిన వారు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే అక్కడ వారి మధ్య రాజీ కుదిరింది. లారీ డ్రైవర్ క్షమాపణ చెప్పడంతో తాము ఫిర్యాదు చేయలేదని శ్యామ్ సుందర్ అన్నాడు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**దామరచర్ల, జూన్ 20 :** ప్రజా సమస్యలపై సీపీఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని పార్టీ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ 9వ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. దేశంలో అసమానతలు పోవాలంటే, దోపిడి పోవాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువుల సరుకుల అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు.సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. భూ భారతిలో గిరిజనులు పెట్టుకున్నటువంటి దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి, వారికి బేషరతుగా పట్టాలివ్వాలన్నారు. స్థానిక ఫ్యాక్టరీల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ లో భూమి కోల్పోయిన రైతులందరికీ నష్ట పరిహారం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సయ్యద్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, మిర్యాల గూడ మండల కార్యదర్శి అంజన్న, పెల్లి రామలింగం, వేమలపల్లి మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, దామరచర్ల మండల సహాయ కార్యదర్శి డి.శాంతి, బుజ్జి లింగ నాయక్, మహిళా సమైక్య పోలిపల్లి మమత, లక్ష్మయ్య, రవి, అన్నపూర్ణ, నిర్మల, వెంకటయ్య పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ బియ్యం పంపిణీ : కలెక్టర్ సంతోశ్



**బిజినేపల్లి, జూన్ 20 :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం అందజేయాలని, రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ సజావుగా నిర్వహించాలని, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా చూడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోశ్ అన్నారు. శుక్రవారం బిజినేపల్లి మండలం వెలుగొండ, బిజినేపల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాలను సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి రేషన్ డీలర్ ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటిస్తూ బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. వానాకాలం నేపథ్యంలో రవాణా, ఇతర ప్రతికూల పరిస్థితులు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జూన్‌లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటికే 65.69 శాతం పంపిణీ పూర్తయిందని వివరించారు. ఇప్పటి వరకు 1,60,351 మంది లబ్ధిదారులు మూడు నెలల సన్న బియ్యం అందుకున్నట్లు చెప్పారు. జిల్లాలో ఉన్న మొత్తం 2,43,720 రేషన్ కార్డులకు గాను జూన్, జూలై, ఆగస్టు నెలలకు బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున మొత్తం 14,169.405 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంకా బియ్యం అందుకోని లబ్ధిదారులు ఈ నెలాఖరు వరకు తీసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ వెంట బిజినేపల్లి తాసీల్దార్ మున్నూరోద్దీన్,రాజు, ఇతర అధికారులు ఉన్నారు

## జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 20 :** మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ఆర్ అండ్ బీ అధికారులతో సంప్రదించి ప్రతిపాధనలు సిద్ధం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని కలెక్టర్ బంగ్లా వద్ద ఉన్న ఎస్సీ, బీసీ సంక్షేమ బాలికల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని హాస్టల్ అధికారులను ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలోని మెప్మా కార్యాలయంలో ఆర్పీలకు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ సెంటర్‌ను, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారు.అనంతరం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సమయం చాలా విలువైనదని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెక్నికల్ ట్రేడ్‌లు చేసిన వారికి ఉపాధి అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వినోద్ కుమార్, ఐఎన్‌టీయూసీ రాములు యాదవ్, ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భగవాణి నర్సింహులు పాల్గొన్నారు.

## అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్ కంటే మెరుగ్గా రాణించిన తో శిక్షణ పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులు



**హైదరాబాద్, జూన్ 20 :** ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఫస్ట్ ఇయర్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో జరిగిన 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకల్స్' హ్యాకథాన్ ఫైనల్ రౌండ్‌కి ఎంపికైన టాప్-10 టీమ్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ 48 గంటల ఫిన్టెక్ ఇన్నోవేషన్ స్ప్రింట్‌ను భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్న పియర్-టు-పియర్ లెండింగ్ ఫ్లాట్‌ఫారమ్ లెన్‌డెన్‌క్లబ్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో జూన్ 13 నుంచి 15 వరకు ముంబయిలో నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా పాల్గొన్నవారు.. నిత్య ఆదాయం లేని వ్యక్తుల కోసం ఏఐ ఆధారిత క్రెడిట్ స్కోరింగ్ మోడల్స్ రూపొందించాల్సిన ఛాలెంజ్ ఎదురుకున్నారు. ఇది ప్రస్తుత ఫిన్టెక్ రంగంలో ఒక పెద్ద సమస్యగా పరిగణించబడుతోంది.ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు భారతదేశం నలుమూలల నుంచే కాదు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, జర్మనీ, నేపాల్, పెరూ, సౌదీ అరేబియా లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం 1,800 మందికి పైగా పాల్గొన్నారు. ఆన్‌లైన్ రౌండ్ చాలా కఠినంగా ఉండటంతో, చివరికి టాప్ 150 సమస్య పరిష్కర్తలకు ముంబయిలో జరిగే ఆఫ్‌లైన్ ఫైనల్స్‌కి ఎంపిక చేశారు. వీరిలో ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఎంలు, ఐఎస్ఐ లాంటి అగ్ర విద్యాసంస్థల విద్యార్థులతో పాటు.. కాగ్నిజెంట్, మోర్గాన్ స్టాన్లీ, టెక్ మహీంద్రా, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఆదిత్య బిల్లా క్యాపిటల్, ఈఎక్సెఎల్, వొడాఫోన్ ఐడియా, ఒరాకిల్, జేపీ మోర్గాన్ చేస్, ఎంఎల్ ఎక్స్పర్ట్స్ ఏఐ. లాంటి దిగ్గజ సంస్థల టెక్నాలజీ నిపుణులు కూడా ఉన్నారు. ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్నవిద్యార్థులు జాతీయ ఫిన్టెక్ హ్యాకథాన్లో తొలిసారిగా పాల్గొన్నారు. కానీ ఆ మొదటి ప్రయత్నమే గొప్ప విజయాన్ని అందించింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, ఫ్రీలాన్స్ డెవలపర్లు, స్టార్టప్ ఫౌండర్లతో పోటీపడి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఫ్యాకల్టీ, అలుమ్నీ మెంటార్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్థిరమైన ఆదాయం లేని వ్యక్తుల కోసం వారి ఆదాయాన్ని అంచనా వేసే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మోడల్ తయారు చేశారు. ఇది వారికి రీపేమెంట్ క్రెడిట్ స్కోర్‌ని జెనరేట్ చేస్తుంది. ఈ సిస్టమ్ ఆధారంగా బ్యాంకులు, సంస్థలు త్వరగా రుణ నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. "జాతీయ హ్యాకథాన్లో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లకు అసలు అవకాశం ఉంటుందా? అనేదే మాకు మొదట్లో సందేహంగా అనిపించింది. కానీ ఫైనల్ డెమో జరిగే సమయానికి ఇండస్ట్రీ మెంటార్లు మా కోడ్ చూడాలని అడగడం మాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చింది." అంటున్నారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థి వేగా దర్శి.నెక్స్ట్ వేవ్ మరియు సీఈఓ %డ% కో-ఫౌండర్ రాహుల్ అత్తులూరి మాట్లాడుతూ.. "ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు అనుభవజ్ఞులతో పోటీపడి జాతీయ స్థాయిలో టాప్-10లో నిలవడం అనేది ట్రైనింగ్, మెంటార్ షిప్ యువతలో అగ్రశ్రేణి నైపుణ్యాలను ఎంత త్వరగా అభివృద్ధి చేయగలదో చూపించే బలమైన ధృవీకరణ," అని తెలిపారుభవిష్యత్తును ఎదుర్కొనేందుకు మాత్రమే సన్నద్ధపరచకుండా వారు భవిష్యత్తుకు నాయకత్వం వహించేలా విద్యార్థులను సిద్ధం చేస్తుంది. 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకల్స్'లో టాప్-10లో స్థానం దక్కించుకోవడం అనేది విద్యార్థుల నేతృత్వంలోని విజయాలు పెరుగుతున్న జాబితాలో చేరుకుంది. ఇప్పటికే ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న విద్యార్థులు ముంబై టెక్ వీక్లో వారి నైపుణ్యం నిరూపించుకున్నారు, టి-హబ్లో జరిగిన బిజినెస్ హ్యాకథాన్లో విజయంతో పాటు పలు హ్యాకథాన్‌లలో విజయం సాధించారు అంటూ వెల్లడించింది.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో బంద్.. విస్తృతంగా తనఖీలు చేస్తున్న బలగాలు



**హైదరాబాద్,** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో మావోయిస్టుల బంద్ కొనసాగుతున్నది. బీజేపీ, హిందుత్వ ఫాసిస్టు కగార్ దాడిని ఖండిస్తూ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో జూన్ 20న బంద్‌ను జయప్రదం చేయాలంటూ ఈనెల 15న తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. 45 ఏండ్ల సుదీర్ఘ విప్లవోద్యమ అనుభవం కలిగిన సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ టీఎల్ఎన్ఎస్ చలం అలియాస్ ఆనంద్, సుధాకర్, గౌతం, 30 ఏళ్ల విప్లవోద్యమ అనుభవం కలిగిన కామ్రేడ్ మైలారపు ఆడెల్ అలియాస్ భాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు ఏడుగురిని క్రూరంగ హత్య చేసిన ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ బంద్ నిర్వహిస్తున్నామని ప్రకటించింది.అయితే ఆ తర్వాత రెండు రోజులకు జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన అత్యంత కీలకనేత కేంద్ర కమిటీ ప్రతినిధి గాజర్ల రవి, మరో సీనియర్ మావోయిస్ట్? అరుణ మృతి చెందారు. ఈ ఘటన తర్వాత మావోయిస్టుల నుండి ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా కూడా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లితో పాటు ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన అల్లూరి సీతారామరాజు జిల్లా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్కడక్కడ బంద్ కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా బంద్ విజయవంతం కాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎక్కడిక్కడే బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తున్నారు.

## పాకిస్థాన్‌తో చైనా తాజా చేష్టలు మనకెలాంటి ముప్పు?




**ఇంటర్నెట్ డెస్క్:** ఎంత పాజిటివ్‌గా ముందుకెళ్లినా ఎప్పటికప్పుడు చైనా ఎందుకో భారత్‌పై సాధ్యమైనంత ఒత్తిడి పెంచడానికే చూస్తుంటుంది. ప్రాచీన కాలం నుంచే కాక, మొన్నటి కేరళ తీరం సమీపంలోని అరేబియా సముద్రంలో అగ్నిప్రమాదానికి గురైన చైనా సరుకు రవాణా నౌక వరకూ స్నేహహస్తాన్నే చాచింది ఇండియా. చైనాకు చెందిన సదరు సరకు రవాణా నౌక అగ్ని ప్రమాదంలో చిక్కుకుంటే భారత నేవీ సిబ్బంది ప్రాణాలకు తెగించి 14 మంది చైనా దేశస్థులను కాపాడారు. దీనికి చైనా ప్రభుత్వం థ్యాంక్స్ కూడా చెప్పిందనుకోండి.. కానీ కుక్కతోక వంకరన్న చందాన భారత్‌కు ఎప్పుడూ పక్కలో బల్లెంలా బిహేవ్ చేస్తుంటుంది చైనా. మనమంటే గిట్టని పాకిస్థాన్‌కు అండదండలందిస్తూ ప్రతిసారీ తన వక్ర బుద్ధిని చాటుతుంది.వీలు చిక్కితే చాలు భారత్ మీద ముప్పేట దాడి చేయాలని చూసే పాక్‌కు సాధ్యమైనంత శక్తిని, ఊతాన్ని ఇస్తూనే ఉంటుంది చైనా. ఇప్పటికే ఇది ఎన్నోమార్లు రుజువైనప్పటికీ ఇంకా అదే తీరున ప్రవర్తిస్తూ ఉంది. ఇటీవలి పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ప్రతిదాడికి దిగిన పాకిస్థాన్.. చైనా, టర్కీ దేశాలు అందించిన డ్రోన్లు, క్షిపణులతో భారత్ ముందు తోకజాడించే ప్రయత్నం చేసింది. ఇక ఇప్పుడు పాకిస్తాన్‌కు 40 షెన్యాంగ్ %జీ%-35 ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్‌లను సరఫరా చేయబోతోంది చైనా. %జీ%-35 ప్రవేశంతో పాకిస్తాన్ స్టెల్త్ టెక్నాలజీని నిర్వహిస్తున్న అతి తక్కువ దేశాల సరసన చేరుతుంది. ఇది భారత్‌కు కొంత ఇబ్బందికర అంశమే అవుతుంది. 'పాకిస్తాన్ ఈ జెట్లను అందుకోవడంలో ఆశ్చర్యం లేదు ఎందుకంటే, పాక్ నామినేట్ చేసిన ఫైటర్ పైలట్ల బృందం గత ఆరు నెలలకు పైగా చైనాలో ఉంది' అని ఒక అధికారి పాకిస్థాన్‌కు అండదండల ఒదిస్తూవెల్లడించారు.ఇక, భారత్ పరిస్థితికి వస్తే, ప్రస్తుతం భారత్ అమ్ములపొదిలో ఎటువంటి స్టెల్త్ ఫైటర్‌లు లేవు. భారత వైమానిక దళం స్వదేశీ ఐదవ తరం స్టెల్త్ ఎయిర్‌క్రాఫ్ట్ - అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ను ప్రవేశపెట్టడానికి ఇంకా కనీసం ఒక దశాబ్ద కాలం పట్టే అవకాశం ఉంది. అధికారిక అంచనాల ప్రకారం 2035 నాటికి ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోకి చేరనుంది.

## అరుణతారకు అంతిమవీడ్కోలు - అశ్రు నయనాలతో కడసారి అంజలి



**అనకాపల్లి /చింతూరు,:** ఏవోబీ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత అరుణ అశ్రు నయనాలతో అభిమానులు, ప్రజాసంఘాలు, బంధువులు కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం భారీగా జనం ఈ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనేక నాటకీయ పరిణామాల నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి దాటిన గాజర్ల రవి, అంజూ మృతదేహాలను రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ పర్యవేక్షణలో పోలీసులు అప్పగించారు. మావోయిస్టు నేత అగ్రనేత చలపతి సతీమణి అరుణ మృతదేహాన్ని కొంచెం ఆలస్యంగా అప్పగించారు. ఆమె తండ్రి లక్ష్మణరావు, చెల్లి ఝాన్సీలకు అరుణ మృతదేహాన్ని అప్పగించారు. శుక్రవారం ఉదయం ఆమె మృతదేహం చేరుకోగానే కరకవాణిపాలెం గొల్లుమంది. ఆమెను కడసారి చూసేందుకు ప్రజలు బారులు తీరారు. అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట తరువాత అరుణ అంతిమ యాత్ర జరిగింది. బంధు మిత్రులు, ప్రజాసంఘాలు అంతిమ వీడ్కోలు పలికాయి. అంతిమ యాత్రలో 'కామ్రేడ్ అరుణ అమర్ ర హే' నినాదాలు హోరెత్తాయి. కగార్ పేరుతో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ప్రజా సంఘాలు ఆరోపించాయి. అడవిలోనే తను వీడిన అరుణ తారదాదాపు మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలోనే,, అదే అడవిలోనే జీవితం గడిపిన రావి అరుణ ఎన్నో సార్లు ఎదురు కాల్పుల నుంచి తప్పించుకున్నారు. అమెను సజీవంగా పట్టుకోవడానికి పోలీసులు శతవిధాలా ప్రయత్నించారు. పోలీసుల అదుపులో ఉందని కొన్నిసార్లు, అనారోగ్యంతో చనిపోయిదని మరికొన్ని సార్లు వదంతులు వచ్చాయి. ఇన్నాళ్లూ అవన్నీ నిజం కాలేదు. కానీ బుధవారం తెల్లవారుజామున మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అరుణ నిజంగానే చనిపోయింది. మాజీ ఎమ్మెల్యేలు కిడారి, సోమల హత్యలో ..2018లో అప్పటి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమలను డుంబ్రిగుడ మండలం లివిటిపుట్టులో మావోయిస్టులు పట్టపగలే కాల్చి చంపారు. వీరి హత్యలో కీలక సూత్రధారి, పాత్రధారి అరుణేనని పోలీసులు ఇప్పటికీ నమ్ముతున్నారు. ఈ ఘటనలో ఆమె స్వయంగా పాల్గొన్నారని ప్రచారం జరిగింది. ఇక అరుణ మెట్రిక్యులేషన్ వరకు చదువుకుంది. కొన్నాళ్లకు సాయుధ పోరాటంతో ప్రజలకు న్యాయం చేయవచ్చన్న భావనతో మావోయిస్టు ఉద్యమ మార్గాన్ని ఎంచుకుంది. అంచెలంచెలుగా ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలుగా ఎదిగింది. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతిని పెళ్లాడింది. శ్రీకాకుళం జిల్లా బొడ్డపాడుకు చెందిన చలపతి మొదటి భార్య రుక్మిణి మరణించడంతో ఆయన అరుణను వివాహమాడారు. 2016లో పాల సముద్రం దగ్గర జరిగిన ఎదురు కాల్పుల్లో అరుణ తమ్ముడు అజాద్ మరణించారు. అజాద్ ల్యాప్ టాప్‌లో దొరికిన ఫోటోల ఆధారంగా చాలా కాలం తర్వాత అరుణ, చలపతి బాహ్య ప్రపంచానికి తెలిశారు.

## ఖబర్దార్ గజ్జలకాంతం.. అర్థం లేని ఆరోపణలు చేస్తే తెలంగాణలో తిరగనివ్వం

### -వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు హెచ్చరిక



**వేములవాడ, జూన్ 20:** మాజీ మంత్రి కేటీఆర్ పై అర్థంలేని ఆరోపణలు చేస్తే ఖబర్దార్ గజ్జలకాంతం అని వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. వేములవాడలో విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ నిమశెట్టి విజయ్ శుక్రవారం మాట్లాడుతూ కేటీఆర్ తెలంగాణ యువత యువతకు ఐకాన్, హైదరాబాద్ ఐటి పరిశ్రమను అభివృద్ధి చేసి ప్రపంచానికి చూపిన ఘనుడని అన్నారు.నాడు మంత్రి కొండా సురేఖ, నేడు నువ్వు ఇదేనా మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంస్కృతి అని ప్రశ్నించారు. తల్లి లాంటి మహిళల పట్ల అర్థం లేని ఆరోపణలు చేస్తూ దిగజారుడు రాజకీయాలకు దర్శనం అన్నారు. ఆధారాలు ఉంటే మీడియా ద్వారా బయట పెట్టు కానీ మా నాయకుని పై అర్థం లేని విమర్శలు చేస్తే ఖబర్దార్ రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రజా సంఘాల పేరుతో నువ్వు చేస్తున్న బ్లాక్మెయిల్ రాజకీయాలు మాకు తెలుసునని హైదరాబాద్ ఐటి పరిశ్రమను అభివృద్ధి చేసి [illegible] హెచ్చరించారు.మీ కాంగ్రెస్ పార్టీ నాయకులను నువ్వు ఇదేనా మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంస్కృతి అని నీచ చూసి ప్రజలు అసహ్యించుకు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, కుమ్మరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు సుమన్, తిరుపతి, నాయకులు దమ్మ భాస్కర్, కిరణ్, సందీప్ తదితరులు ఉన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆరోగ్య ప్రదాయిని యోగా !



నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం అన్నారు. నవ్వుకూడా ఓ ఆరోగ్య ప్రక్రియ అని అందరూ తెలుసుకోవాలి. ఇకపోతే యోగా అన్నది భారతీయ జీవన విధానంలో ఉన్న ప్రాచీన ప్రక్రియ. ఇది శాస్త్రీయంగా రుజువు చేయబడింది. యోగాను పరిచయం చేసిన మనదేశం..ఇప్పుడు అంతర్జాతీయ యోగాను కూడా జరుపుకునేలా చేసింది. మనావులు ఎక్కడ ఉన్నా, ఏ స్థితితలో ఉన్నా యోగా వల్ల అనేకానేక రుగ్మతలను నిర్మూలించవచ్చు. యోగాతో శరీరం క్రమపద్ధతిలో మార్పు చెందడమే గాకుండా, జీర్ణప్రక్రియయతో పాటు, నాడీ వ్యవస్థను అదుపులో ఉంచుతుంది.. ఓ రకంగా చెప్పాలంటే యోగా అలవర్చుకున్న వారికి వారి శరీరం చెప్పినట్లుగా నడుచుకుంటుంది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత



జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపింతం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస పక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంత మైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతర మైన శ్వాసపక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యం ఏర్పడు తుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు, శ్వాస పక్రియ, యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందుపరుచబడి ఉంటాయి. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రోతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసుకున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుత మేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనకాల ఉన్న అంతరార్ధం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్య కరమైన శారీరక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్‌ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రసనక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్ఛతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళు తుంది. అందుకే విధిగా అంతా యోగాను అలవాటు చేసుకుంటే ఉత్తమమైన జీవన విధానం అలవడుతుంది.

---

## పాఠశాల స్థాయిలోనే యోగాకు ప్రణాళిక రావాలి



- పిల్లలకు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం
- ఆరోగ్యకరమైన సమాజానికి ఇది ఎంతో అవసరం

**న్యూఢిల్లీ,జూన్20:** ఆరోగ్యవంతమైన సమాజం కోసం పాఠశాలస్థాయి నుంచే యోగాను అలవాటు చేయాలన్న డిమాండ్ ఉంది. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పుడిప్పుడే దీనిని ఓ క్లాస్‌గా గుర్తించి అలవాటు చేస్తున్నారు. సరస్వతీ శిశుమందిర్ లాంటి వాటిలో ఇది తప్పనిసరిగా ఉంటోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సి ఉంది. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు ముందుకు రావాల్సి ఉంది. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలి. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇవ్వాలి.. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలి. యోగాకు ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని సూచిస్తున్నారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలి. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్న డిమాండ్లు ఉన్నాయి. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడు కోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరువే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాక మిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు.

---

## మన నేరెళ్లను మనమే మరిచామా

- మిమిక్రీ కళకు ప్రాణం పోసిన వేణుమాధవ్
- ప్రపంచానికి ప్రతిభను చాటిన మహనీయుడు



**వరంగల్,జూన్20:** మిమిక్రీ అనే కళను ప్రపంచానికి పరిచయం చేసి, దానిని ఐక్యరాజ్య సమితి వరకు తీసుకెళ్లిన ధీశాలి మన నేరెళ్ల వేణుమాధవ్ ధన్యజీవి. అంతటి మహానుభా వుడు ఓ సామాన్యుడిలా మన కళ్లముందే నడయాడి మనలను వీడి వెళ్లారు. జూన్ 19న ఆయన వర్ధంతి. అయితే 19న పెద్దగా ఆయనను ఎవరూ పట్టించు కోలేదు. స్మరించుకో లేదు. ఆయన ప్రేమించి, ప్రవచించిన మిమిక్రీని సజీవంగా మనకందిం చారు. మిమిక్రీ ఉన్నన్నాళ్లూ నేరెళ్ల వేణుమాధవ్ మనకు సాక్షాత్కరిస్తూనే ఉంటారు. వరంగల్ నుంచి ప్రారంభమైన నేరెళ్ల వేణుమాధవ్ మిమిక్రీ ప్రస్థానం ఐరాస వరకు వెళ్లిందంటే తెలుగువారిగా మనకన్న గర్వించేవారు ఉండరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కాలంలోనే అమెరికాలో ప్రదర్శనకు అవకాశం రావడంతో ఆయన పేరు దేశ వ్యాప్తంగా మార్మోగినప్పుడు తెలుగువారి గుండెలు మరింత పులకించి ఉంటాయి. ఆనాటి ఘటనలు తలుచుకుంటే నేటికీ మనం పులకించకుండా ఉండలేం. ఓ కళను సృష్టించిన స్రష్ట ఆయన. దానిని శబ్దప్రక్రియగా ఓ సబ్జక్టుగా రూపొందించి భావి తరాలకు మార్గం చూపారు. అయినా పురాణాల్లోనే ఇలాంటి చాతుర్యం ఉందని, అదంత భగవత్ కృప అని చెప్పుకుని, తన గొప్పతనమేమీ లేదని చెప్పుకోవడం ఆయన ఉదాత్తకు తార్కాణం. తనకు అబ్బిన మిమిక్రీ కళను ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 దేశాల్లో ప్రదర్శనలుగా ఇవ్వడం ఒక ఎత్తయితే 1971లో ఐక్యరాజ్య సమితిలో ప్రపంచ ప్రముఖుల గొంతులను అనుకరించి ప్రపంచం దృష్టినీ ఆకర్షించడం మరొక ఎత్తు. తన గొంతులో వెయ్యి గొంతుకలను పలికించడం ద్వారా మిమిక్రీ కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కళాకారుడు తెలుగువాడయినందుకు... భారతీయుడైనందుకు మనమంతా గర్వపడాలి. పదో ఏటలోనే మిమిక్రీ కళపై మక్కువ పెంచుకున్న నేరెళ్ల తన ఆశయం మేరకు మిమిక్రీపైనే దృష్టి సారించి దానిని జగద్విఖ్యాతం చేయకుండా ఉండివుంటే ఇవాళ మిమిక్రీ అన్నది ప్రపంచానికి తెలిసేది కాదు. ఆయన జీవితం ఓ పాఠం. ఆధునిక తరానికి ఓ సక్సెస్ స్టోరీ. పోతన పుట్టిన ఓరుగల్లులో పుట్టిన మట్టిబిడ్డగా వేణుమాధవ్ తన గళం బలంతో ప్రపంచాన్ని శాసించారు. తొలితరం నటుడైన చిత్తూరు నాగ య్య స్వరాన్ని అనుకరిం చడం ద్వారా తన కళా ప్రస్థానానికి బాటలు వేసుకున్న ది మొదలు ఆయన గొంతుకలో ఎందరి గొంతుకలు ఇమిడి పోయాయో చెప్పలేం. మహామహులే ఆయన గొంతుకకు పాదా క్రాంతులయ్యారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినా..తనకు గుర్తింపు తెచ్చిన మిమిక్రీని మాత్రం వదలకుండా పెనవేసుకుని పోయారు. అలా మొదలైన ప్రస్థానం పది వేల ప్రదర్శనల వరకు కొనసాగిందంటే ఆయన పట్టుదల ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. మిమిక్రీకి ఏమాత్రం గుర్తింపు లేని రోజుల్లోనే ఆ కళపై మక్కువ పెంచుకుని దానికి అర్థం పరమార్థం చెప్పి ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి మన వేణు మాధవ్ ధన్యజీవి.

## 56వ డివిజన్ భాగ్యనగర్ లో బిజెపి రచ్చబండ



**కరీంనగర్ :**కరీంనగర్ నగర బిజెపి పశ్చిమ జోన్లోని 56 వ డివిజన్, 37వ డివిజన్ శక్తి కేంద్రం ఇన్చార్జీలు ఏన్నం ప్రకాష్, వరాల దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం భాగ్యనగర్ లో రచ్చబండ సమావేశం నిర్వహించారు, ఈ సమావేశముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ శానగొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భారతదేశం ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా, వేగంగా అభివృద్ధి చెందుతూ దేశ ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న మోడీ గారికి భారత ప్రజలు జేజేలు పలుకుతున్నారని తెలిపారు, పశ్చిమ జోన్ మాజీ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని అన్నారు, ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవలని బూత్ స్థాయి నుండి కార్యకర్తలు కష్టపడి పని చేయాలని తెలిపారు సమావేశంలో సీనియర్ కార్యకర్తలు బండారీ శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, పాశం నరసింహారెడ్డి, బూత్ అధ్యక్షులు గోలి సత్యనారాయణ రెడ్డి, గాదగోని రమేష్, ఆకారపు శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజు, మెరుగు పరశురాము, వంగల రవీందర్, ముదిగంటి ప్రవీణ్, కుసుంబ ఆదర్శ్, మురళి మనోహర్, తాడూరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దాంఎమ్మెల్యేఅమిలినేని



**అనంతపురం :** అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణ దుర్గం పట్టణం కరణం చిక్కప్ప క్రీడా మైదానము లో ఉదయం 6.00 గంటలకు నిర్వహిస్తున్న యోగాంధ్రను విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు తెల్లటి దుస్తులు ధరించి పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుకావున కళ్యాణదుర్గం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరై కవరేజ్ చేయవలసినదిగా మనవి

## పగటిపూట ఇండ్లలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు దొంగలను అరెస్ట్ చెసిన అనంతపురం రూరల్ పోలీసులు





**అనంతపురం :** వారి నుంచి 9 లక్షల రూపాయలు విలువ చేసే బంగారు ఆభరణాలు స్వాదీనం.జల్సాలకు అలవాటు పడి అప్పులు పాలై దొంగతనాలకు అలవాటు పడిన.నిందితులు.వీరిపై మోటారు సైకిల్ దొంగ తనాలు ఎటిఎం సెంటర్ల చోరీ కేసులు నమోదు.చేశామని ఈ కార్యక్రమంలో రూరల్ కానిస్టేబుల్ ఎస్సైలు పాల్గొన్నారనివివరాలను వెల్లడించారు అనంతపురం రూరల్ సిఐ శేఖర్.

## రాజువొమ్మంగి : బస్సులు రాక ప్రయాణీలు పడుగాపులు



**అల్లూరి జిల్లా :** యోగేంద్ర నేపథ్యంలో అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులను విశాఖకు తీసుకెళ్లేందుకు అధికారులు వినియోగిస్తున్నారు. చాలా గ్రామాలకు బస్సులు నిలిచిపోవడంతో రోడ్లపై బస్సులు కోసం వేచి చూస్తూ పడిగాపులు కాస్తున్నారు. రాజవొమ్మంగి నుంచి ఏలేశ్వరం, నర్సీపట్నం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అడ్మిషన్స్



**అల్లూరు జిల్లా :**
రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ ఇంటర్ లో అడ్మిషన్స్ జరుగుతున్నట్లు, ప్రిన్సిపల్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఈ విద్యాలయంలో, MPC, BIPC, CEC, HEC, ఒకేషనల్ కోర్సులలో వందకు పైగా సీట్లు ఖాళీ ఉన్నాయ్ అన్నారు. గిరిజన బాలికలకు హాస్టల్స్ సదుపాయం ఉందన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందిన వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్ తో పాటు మూడు పాస్ ఫోర్ట్ సైజ్ ఫొటోస్ తో ఈనెల 30వ తేదీ లోగా వచ్చి చేరవచ్చును అన్నారు.

## కమ్యూనిటీ హాలు నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**దేవీపట్నం :**
దేవీపట్నం మండలం దేవారం గ్రామంలో కమ్యూనిటీ హాలు నందు శనివారం ఉదయం కమ్యూనిటీ హాలు నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం, సందర్భంగా యోగాసనాలు చేయడం జరుగుతుంది. కావున గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉదయం ఏడు గంటలకు దేవారం కమ్యూనిటీ హాల్ నందు జరిగే యోగాసనాలకు తప్పనిసరిగా హాజరుకావాలని పేసా కమిటీ ఉపాధ్యక్షులు విజ్ఞప్తి కోరడమైనది

# ఆరోగ్య యోగం కోసం యోగాభ్యాసం

### (21 జూన్ "అంతర్జాతీయ యోగా దినోత్సవం" సందర్భంగా)

అష్టఐశ్వర్యాలు, విలాసవంతమైన సౌకర్యాలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం జతకూడని జీవితాలు దుర్భరమే కదా. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం ప్రాధాన్యత అవగతం అవుతుంది. లక్షల ఖరీదైన మంచం, పరుపులు ఉన్నప్పటికీ పడుకోగానే నిద్రరాని వారు అభాగ్య నిరుపేదలే అవుతారు. ఔషధాలు కొనవచ్చు కాని, ఆరోగ్యాన్ని కొనలేము అన్నటికీ. ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య సంరక్షణకు గొడుగులు పట్టాలి. నిత్యం ఓ గంట లేదా అరగంట ఆరోగ్య భాగ్యానికి కేటాయించాలి. జ్వరం లేకపోవడం ఆరోగ్యంగా ఉన్నట్లు కాదని తెలుసుకోవాలి. 'యోగా' అనే పదానికి అర్థం 'ఐక్యత' లేదా 'కలయిక' అని తెలుసుకోవాలి. ఒక వ్యక్తి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగభరితంగా, సామాజికంగా, సాంస్కృతికంగా సమతుల్యంగా ఉన్నపుడే పూర్తి ఆరోగ్యం, శ్రేయస్సు (వెల్-బీయింగ్) ఒనగూడుతుందని ఐరాస - డబ్ల్యూహెచ్ఓ నిర్వచించింది. సనాతన భవ్య భారతానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని బహుకరిస్తున్న యోగా నినాదంగా "సర్వే సంతు నిరామయ (రోగాలకు దూరంగా ప్రజానీకం)" ధ్వనిస్తున్నది.

**ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం:**

సనాతనం భారత నాగరికత ప్రపంచ మానవాళికి అందించిన దివ్య ఆరోగ్య అస్త్రంగా "యోగా ప్రక్రియ" నేడు ప్రపంచ వ్యాప్తంగా బహుళ ప్రచారం పొందుతున్నది. శాస్త్రీయ పద్ధతుల్లా శరీర అవయవాల కదలికలు, శ్వాస క్రియలు, ఏకాగ్రతకు ఉపకరించే శారీరక-మానసిక శ్రేయస్సు కోసం పాటించే అభ్యాసాలను వివరించే శాస్త్రమే "యోగా ప్రక్రియ" అని అర్థం చేసుకోవాలి. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 21 జూన్న "అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఇంటర్నేషనల్ యోగా డే)" పాటించుట 21 జూన్ 2015 నుంచి ఆనవాయితీగా మారింది. అనారోగ్యాల నుంచి ఆరోగ్యం వైపు, ఆరోగ్యాన్ని ఆలింగనం చేసుకోవడం, మానసిక వికాసం పొందడం, పూర్తి మానవ శ్రేయస్సుకు ఉపకరించడమే లక్ష్యంగా యోగా వినియోగపడుతున్నది. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ఇతివృత్తంగా "ఒకే ధరణి, ఒకే ఆరోగ్యం కోసం యోగాభ్యాసం (యోగా ఫర్ వన్ ఎర్థ్, వన్ హెల్త్)" అనబడే అంశాన్ని ఎంపిక చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యంతో మానవాళి ఆరోగ్యం ఆధారపడి ఉందని, భూమాతను పరిశుభ్రంగా ఉంచినపుడే జీవకోటి ఆరోగ్యం సిద్ధిస్తుందని మనకు తెలుసు. యోగాభాస్యం చేసుకుంటూ, భూగ్రహం కాలుష్యన్ని కట్టడి చేసుకుంటూ మానవాళి ఆయురారోగ్యాలతో జీవితాలను కొనసాగించాలని ఈ వేదిక ప్రచారం చేస్తున్నది.

**యోగాశాస్త్ర బహుళ ప్రయోజనాలు:**

యోగాభ్యాసం ఆచరించిన వారికి శరీర అవయవాలు తేలికగా కదలడం, శరీరం దృఢ పడడం, కండరాలు-కీళ్లు బలపడడం, అవయవ సమతుల్యత/సమన్వయం పెరగడం, హృదయ ఆరోగ్యం మెరుగుపడడం, శ్వాస క్రియ గాడిన పడడం, పలు రకాల నొప్పులు తగ్గడం, జీవనశైలి రుగ్మతలైన బిపీ-షుగర్లు అదుపులో ఉండడం లాంటి శారీరక ప్రయోజనాలు కలుగుతాయి. వీటికి తోడుగా ఒత్తిడి-ఆందోళన-ఆవేదనలు తగ్గడం, మూడ్ స్థిరంగా ఉండడం, నాణ్యమైన నిద్ర రావడం, ఏకాగ్రత-స్పష్టత పెరగడం, భావోద్వేగ నియంత్రణ ఫలించడం, మానసిక ప్రశాంతత ఒనగూడడం లాంటి మానసిక ప్రయోజనాలు యోగాభ్యాసం వల్ల కలుగుతాయి. ఇలా శారీరక సమతుల్యతతో మానసిక సమన్వయం కూడా జతకూడితే పూర్తి శ్రేయస్సు కలుగుతుందనితెలుసుకోవాలి. వీటికి తోడుగా యోగా బోధనలో భాగంగా కాలుష్యరహిత జీవన విధానం కూడా పరిచయం చేయడం జరుగుతుందని తెలుసుకోవాలి. ఎముకలకు సంబంధించిన చికిత్సలు, స్ట్రోక్ రికవరీ, దీర్ఘకాలిక బెడ్ రెస్ట్ తీసుకోవడం, నొప్పులకు వైద్యం, క్యాన్సర్ రికవరీ, ప్రసవం అయిన అనారోగ్య తల్లులు లాంటి వారు పరిమిత స్థాయిలో నిపుణుల సమక్షంలో యోగా పాటిస్తే ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలుసుకోవాలి.

**అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు:**

తొలిసారి యోగా చేస్తున్న వ్యక్తులకు పరిచయం చేసే యోగాసన ప్రక్రియల్లో తాడాసనా, బాలాసనా, భుజంగాసనా, మార్జరియాసన-బిటిలాసనా, సుఖాసనా, సేతుబంధాసనా లాంటివని బహుళ ప్రచారం పొందాయి. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేదికగా స్థానికంగా యోగా శిబిరాల నిర్వహణ, ఆన్లైన్ తరగతులు, హరిత యోగా, మాస్ యోగా, శ్వాసక్రియ అభ్యాసాలు, యోగా ప్రయోజనాల పట్ల అవగాహనలు-కార్యశాలలు-సదస్సులు,యోగా ప్రక్రియలో దాగిన అనంత శక్తిని వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రోజూ గంట తరబడి సమయం వెచ్చించాల్సిన పని లేదని, కనీసం 30 నిమిషాల యోగా ఏకాగ్రత సరిపోతుందని మనందరం తెలుసుకోవాలి. ఒకే సారి ఒక భంగిమ, ఒక శ్వాస, ఒక కదలిక చేయడమే యోగా ప్రక్రియకు పునాది.ఆరోగ్యకర ధరిణితో మానవుడు స్నేహం చేసినపుడే జీవకోటి సంపూర్ణ ఆరోగ్యం ఫలిస్తుందని తెలుసు కోవాలి. యోగాకు మన జీవనశైలిలో తగు సమయాన్ని ఇవ్వాలి, సంపూర్ణ శ్రేయస్సును పొందాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సుస్వర సంగీతాన్ని ఆస్వాదించని వారుంటారా ?

### (21 జూన్ "ప్రపంచ సంగీత దినోత్సవం" సందర్భంగా)

"శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణిః" అని ఆర్యోక్తి. అనగా శిశువులు, పశువులు, పావులు కూడా సంగీతాన్ని ఆస్వాదిస్తాయి. మానసిక స్థితిని నియంత్రించడానికి సంగీతం ఒక గొప్ప మార్గం. ఆది ప్రణవనాదమైన "ఓంకారం" నుంచి సంగీతం ఉద్భవించింది. సంగీత సాధన ద్వారా ఏకాగ్రత, మేధో వికాసం పెరుగుతాయి. సంగీతం ఓ విశ్వ భాష. సంగీతానికి పేద ధనిక, కుల మతాల, ప్రాంత, సరిహద్దులు, సాంస్కృతులు, వర్ణ-వర్గ వివక్షలు, భాషా బేధాలు ఉండవు. సుస్వర సంగీతం అందరినీ అలరిస్తుంది. సంగీత సాధన ఓ దివ్య తపస్సు. సంగీత సాగరంలో ఈదిన వారికి శారీరక, మానసిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, సామాజిక సమతుల్యత సిద్ధిస్తుంది. కష్టాల నుంచి సుఖాలకు, మానసిక ఒత్తిడి నుంచి ప్రశాంతత వైపుకు, చీకటి నుంచి వెలుతురు వైపుకు నడిపించే పవిత్ర మాధ్యమమే సంగీతం అవుతుంది. సంగీత విద్వాంసులు, సంగీతాన్ని వృత్తిగా చేపట్టిన వారు,సంగీత పాఠశాలలు,ఆర్కెస్ట్రా సమూహాలు, సంగీతాభిమానులను ఏకం చేసే కార్యక్రమాలు నిరంతరం జరగాలి. ఓ భాషకంటూ లేని మహాద్భుత మాధ్యమంగా సంగీతం మనసును ఉల్లాస పరిచి మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**ప్రపంచ సంగీత దినోత్సవం-2025:**

ప్రపంచ మానవాళిని ఏకం చేస్తున్న శక్తివంతమైన సాధనం అయిన సంగీతం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, సంగీత సాధనకు ప్రోత్సహించడం,సంగీత విద్వాంసులను సన్మానించుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలను నిర్వహించడానికి 1982 నుంచి ప్రతి ఏట 21 జూన్ రోజున "ప్రపంచ సంగీత దినోత్సవం (వరల్డ్ మ్యూజిక్ డే)" నిర్వహించడం సముచితంగా ఉన్నది. శాస్త్రీయ సంగీత స్వరాలు తెలియకపోయినా దానిని ఆస్వాదించడం మనకు తెలుసు. ప్రపంచ సంగీత దినోత్సవ వేదికగా సంగీత పోటీలను నిర్వహించడం, సంగీత విద్వాంసుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, సామాన్యులకు సంగీత శక్తిని వివరించడం, సరి కొత్త సంగీత ప్రయోగాలు చేయడం, సంగీత నైపుణ్యాలను వినిమయం చేసుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.ప్రపంచ సంగీత దినోత్సవం-2025 ఇతివృత్తంగా "సామరస్యం ద్వారా ఉపశమనం (హీలింగ్ త్రూ హార్మొనీ)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**భారతీయ శాస్త్రీయ సంగీతం:**

భారతీయ సంగీత ప్రపంచంలో స్వరాల అమరికలను రాగాల రూపంలో వ్యక్తం చేస్తారు. సప్తస్వరాలైన స,రి,గ,మ,ప,ద,ని ఆధారంగా మన సంగీతం సుసంపన్నం అవుతున్నది. భారతీయ సంగీతంలో 72 మేళకర్త రాగాలు ప్రాథమికమైనవి. వీటి నుంచే అనేక జన్య రాగాలు ఉద్భవించాయి. బైరవి, భైరవ్, యమన్, భూపాలి, ఖమాజ్, దేస్, దుర్గ, బృందావనిసారంగ్ లాంటి పలు ముఖ్య రాగాలు ఉన్నాయి. భారతీయ శాస్త్రీయ సంగీతం హిందూస్తానీ, కర్ణాటక అనబడే రెండు ప్రధాన రకాలుగా విభజించబడింది. వీటికి తోడుగా ఆధునిక భారతం జానపద, భక్తి, భాంగ్రా, సినీ సంగీతం, రాక్, పాప్, బ్లూస్, జజ్ లాంటిఅనేక సంగీత రకాలు పుట్టుకు వస్తున్నాయి. ప్రముఖ భారతీయ సంగీతాన్ని సుసంపన్నం చేసిన విద్యాంసుల జాబితాలో పండిట్ రవిశంకర్, లతా మంగేష్కర్, ఏ ఆర్ రహెమాన్, ఆర్డీ బర్మన్, పండిట్ భీంసేన్ జోషి, హరిప్రసాద్? చౌరాసియా, ఉస్తాద్? బిస్మిల్లా ఖాన్, వినాయకరామ్, పండిట్ శివకుమార్ శర్మ లాంటి ఎందరో ఉన్నారు. భారతీయ మహిళా సంగీత విద్వాంసుల జాబితాలో ఎం ఎస్ సుబ్బలక్ష్మి, గంగూబాయి హంగల్, అన్నపూర్ణ దేవి, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే, శ్రేయ ఘోషల్, సన్నిధి చౌహాన్ లాంటి వారితో పాటు సంగీత మార్గదర్శకులుగా అనుష్క శంకర్, బాంబే జయశ్రీ లాంటి పలువురు ఉన్నారు. సంగీతం ప్రజలను ఏకం చేస్తుంది. వివిధ సంస్కృతులను ఒక దగ్గరకు చేర్చుతుంది. ప్రపంచ మానవాళికి ప్రశాంతతను బహుకరిస్తుంది. విశ్వ మానవాళి అవగాహనను పెంచుతుంది. సామరస్యాన్ని పరిచయం చేస్తుంది. సంగీత కళాకారులకు జీవనోపాధిని, ప్రత్యేక గుర్తింపును కలిగిస్తుంది. సంగీత వైవిధ్యాలను పరిచయం చేస్తుంది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# బండి సంజయ్ టార్గెట్ గా నాటి కేసీఆర్ ప్రభుత్వ అరాచకాలు

**సంజయ్ సన్నిహితుల, సిబ్బంది ఫోన్లను సైతం ట్యాప్ చేసిన పోలీసులు**

**సిట్ విచారణలో ఒక్కొక్కటిగా వెలుగు చేస్తున్న విషయాలు**

**బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు ఫోన్ ట్యాప్ చేసినట్లు నిర్ధారణ**

**ప్రవీణ్ రావుకు ఫోన్ చేసిన సిట్ పోలీసులు**

**నోటీసులు పంపిస్తాం... వచ్చి వివరణ ఇవ్వాలని సమాచారమిచ్చిన జూబ్లిహిల్స్ పోలీసులు**

**317 జీవో, టెన్త్ పేపర్ లీకేజీ, బైంసా అల్లర్లుసహా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు ఘటనల్లో సంజయ్ తోపాటు వెన్నంటే ఉన్న ప్రవీణ్ రావు**





**కరీంనగర్ :**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక మంది రాజకీయ నేతల ఫోన్లను ట్యాప్ చేశారనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేస్తున్న బండి సంజయ్ లక్ష్యంగా 100కు పైగా కేసులు నమోదు చేసిన విషయం విదితమే. తనను రాజకీయంగా ఎదుర్కోవడం చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా తన ఫోన్ తోపాటు తన కుటుంబ సభ్యుల, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారంటూ బండి సంజయ్ గతంలో పలుమార్లు కేసీఆర్ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు నిజమని తేలింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫోన్ ట్యాపింగ్ పై విచారణ చేస్తున్న సిట్ బృందం బండి సంజయ్ ఫోన్ ను కూడా ట్యాప్ చేసినట్లు గతంలోనే నిర్ధారించింది. తాజాగా ఆయన వ్యక్తిగత సిబ్బంది, సన్నిహితుల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈరోజు సిట్ పోలీసులు బండి సంజయ్ కేంద్ర మంత్రి సంజయ్ ప్రధాన అనుచరుడు, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు ఫోన్ ట్యాపింగ్ అయినట్లు నిర్ధారించారు. ప్రవీణ్ రావు కు కొద్దిపాటి క్రితం ఫోన్ చేసి "మీరేం చేస్తుంటారు? గతంలో మీ ఫోన్ ట్యాప్ చేశారు. మీకు నోటీసులు పంపిస్తాం. విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. అందుబాటులో ఉండండి" అని పేర్కొన్నారు. బోయినిపల్లి ప్రవీణ్ రావు తొలి నుండి బండి సంజయ్ వెన్నంటి ఉన్నారు. బండి సంజయ్ 3సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు ఎంపీగా, కార్పొరేటర్ గా పోటీ చేసిన సమయంలో సంజయ్ రాజకీయ వ్యవహారాలను చూసేవారు.గత కొన్నేళ్లుగా బండి సంజయ్ వ్యక్తిగత సహాయకుడిగా, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజవర్గ కన్వీనర్ గా కొనసాగుతున్నారు. నియోజకవర్గ పర్యటనలు, వివిధ కార్యక్రమాల అమలు బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు.బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రస్థాయిలో ఎండగట్టడంతోపాటు ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్న సమయంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యక్రమాల బాధ్యతలను ప్రవీణ్ రావు చూసేవారు.ముఖ్యంగా 317 జీవో, టెన్త్ హిందీ పేపర్ లీకేజీ, బైంసా అల్లర్లు, ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా కరీంనగర్లో జరిగిన అల్లర్లు, మనువాదాన్ని అడ్డుపెట్టుకుని భరతమాతను కించపర్చిన వ్యవహారంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద పతాక స్థాయిలో జరిగిన ఆందోళనసహా అనేకమైన ముఖ్యమైన సంఘటనల్లో బోయినిపల్లి ప్రవీణ్ రావు బండి సంజయ్ వెన్నంటే ఉన్నారు. అనేక ప్రజా ఉద్యమాల కేసుల్లో సంజయ్ తోపాటు ప్రవీణ్ రావును కూడా నిందితుడిగా చేర్చారు 317 జీవో విషయంలో కరీంనగర్ ఎంపీ కార్యాలయంవద్ద పెద్ద ఎత్తున బండి సంజయ్ చేసిన దీక్ష, టెన్త్ హిందీ పేపర్ లీకేజీ ఘటనలు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 317 జీవో దీక్షను అడ్డుకోవాలంటూ కేసీఆర్, కేటీఆర్ ల నుండి వస్తున్న ఒత్తిళ్లను తట్టుకోలేక పోలీసులు ఏకంగా ఎంపీ కార్యాలయాన్ని బద్దలు కొట్టి బీజేపీ కార్యకర్తలపై విచక్షణారహితంగా దాడులు చేసి బండి సంజయ్ ను అదుపులోకి తీసుకున్న ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.నాటి కరీంనగర్ పోలీస్ కమిషనర్, నేటి ఐజీ సత్యనారాయణ ఏకంగా ఆ ఘటన సమయంలో అక్కడే ఉన్న ప్రవీణ్ రావును ఉద్దేశించి "నీ ఫోన్ నీ దగ్గర ఉందనుకుంటున్నావ్. నీ జాతకం అంతా నా దగ్గర ఉంది. నువ్వు ఏమేం చేస్తున్నావో మాకు తెలుసు. నీ అంతు చూస్తా. నీ పొలిటికల్ కెరీర్ ఖతం చేస్తా"నంటూ హెచ్చరిస్తూ ఆయనను అదుపులోకి తీసుకుని ఇబ్బంది పెట్టారు. అట్లాగే టెన్త్ పేపర్ లీకేజ్ పేరుతో అర్ధరాత్రి కరీంనగర్ పోలీసులు బండి సంజయ్ నివాసంలోకి చొరబడి ఆయనను ఎత్తుకుపోయి తెల్లవార్లు అనేక స్టేషన్లు తిప్పుతూ ఇబ్బంది పెట్టిన సంగతి తెలిసిందే. సంజయ్ పై కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నమోదైన దాదాపు అన్ని కేసుల్లోనూ బోయినిపల్లి ప్రవీణ్ రావును నిందితుడిగా ఉన్నారు. టెన్త్ పేపర్ లీకేజే సమయంలోనూ నాటి సీఐ తుల శ్రీనివాసరావు సైతం తన సంగతి చూస్తామంటూ బెదిరించడంతోపాటు తనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ప్రవీణ్ రావు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బైంసా అల్లర్లు, హిందూ ఏక్తా యాత్ర, కరీంనగర్ లో ఇండియా గెలిస్తే నల్లజెండాలతో నిరసన తెలిపిన ఒక వర్గం నాయకులతో జరిగిన ఘర్షణ, శాతవాహన వర్శిటీ ఆందోళనలోనూ బండి సంజయ్ కు వెన్నంటి ఉంటూ బోయినిపల్లి ప్రవీణ్ రావు ముఖ్య పాత్ర పోషించారు. బండి సంజయ్ నాడు చేపట్టిన కార్యక్రమాలన్నీ పెద్ద ఎత్తున సక్సెస్ కావడం, తద్వారా ప్రభుత్వ వ్యతిరేకత పెల్లుబీకడుతుండటంతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి బండి సంజయ్ కొరకరాని కొయ్యగా మారడంతో బండి సంజయ్ ను దెబ్బతీసేందుకు ఆయన ఫోన్లను ట్యాప్ చేసిన విషయం తెలిసిందే. దీంతో పాటు బండి సంజయ్ రాజకీయ కార్యక్రమాలతోపాటు, నియోజకవర్గ పర్యటనలు, సభలు,సమావేశాల ఖరారు వంటి అంశాలను ప్రవీణ్ రావు పర్యవేక్షిస్తుండటంతో ఆయన ఫోన్లను సైతం ట్యాప్ చేయడం ద్వారా బండి సంజయ్ చేపట్టబోయే కార్యక్రమాలను ముందే నిలువరించడంతోపాటు సంజయ్ ను రాజకీయంగా దెబ్బతీయవచ్చని కేసీఆర్ ప్రభుత్వం ప్లాన్ వేసి చట్టవిరుద్ధంగా పోలీసులను అడ్డుపెట్టుకుని ఫోన్ ట్యాపింగ్ చేసింది.ప్రస్తుతం ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన సిట్ పోలీసులు విచారణ చేస్తుండటంతో ఈ విషయాలన్నీ వెలుగులోకి వస్తున్నాయి. అందులో భాగంగా బండి సంజయ్ ఫోన్ ట్యాప్ చేసినట్లు ఇప్పటికే నిర్ధారించిన పోలీసులు ఈరోజు రెండు దశాబ్దాలుగా సంజయ్ వెన్నంటి ఉంటూ బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ గా కొనసాగుతున్న ప్రవీణ్ రావుకు ఫోన్ చేశారు. 'మీ ఫోన్ ట్యాప్ చేశారు.విచారణకు సహకరించాలి. ఎప్పుడు రావాలనే అంశంపై నోటీసులు పంపిస్తాం.అందుబాటులో ఉండండి" అంటూ పేర్కొనడం గమనార్హం. ప్రవీణ్ రావుతోపాటు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ అయిన నేపథ్యంలో పోలీసులు త్వరలోనే వారికి కూడా నోటీసులు జారీ చేసి సాక్షులుగా పిలిచి విచారించాలని భావిస్తున్నట్లు సిట్ వర్గాలు తెలిపాయి.

## కబ్జాలకు గురైన చెరువులు,వాగు భూములను బిల్డర్స్ నుండి ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారు పి పి ఎస్ ఎస్



**కర్నూలు జిల్లా :** రెవిన్యూ అధికారులతో కలిసి కబ్జాకు గురైన భూములు స్వాధీనం చేసు కుంటాం: హామీ ఇచ్చిన ఇరిగేషన్ అధికారి కర్నూలు నగర సమీపంలో రాజుల కాలం నాటి చెరువులు, అలుగులు,వాగులను బ్రిటిష్ వాళ్ళు కాపారు.నేడు కబ్జాలకు గురవు తున్నాయి. నీటిపారుదల శాఖ అధికారులు ఎందుకు పట్టించు కోవడంలేదని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎండి యూనుస్, ఇరిగినేని పుల్లారెడ్డి, ఎస్ చాంద్ భాషా, ఏ వెంకటేశ్వర్లు అధికారులను ప్రశ్నించారు.ఈరోజు ఉదయం పి పి ఎస్ ఎస్ ప్రతినిధి బృందం జలమండలి కార్యాలయంలో అధికారులను కలిసి గతంలో ఇచ్చిన అర్జీలను చూపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం లోని నాయకుల అనుచరులు కబ్జా చేసిన గార్గేయపురం, తాండ్రపాడు చెరువు వాటి అలుగులు,వాగులును ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారని అధికారులను నిలదీశారు. గతేడాది నుండి ధర్నాలు చేసి.. అర్జీలు ఇచ్చి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి మేము అలసిపోతున్నామే తప్ప అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.నగర వనానికి, పర్యాటక కేంద్రానికి వెళ్లే రోడ్డు స్థలాన్ని కూడా బిల్డర్లు వదలలేదని తెలిపారు. చెరువులను వాగులను కాపాడలేకపోతే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. జలమండలి కార్యాలయ పరిపాలన విభాగం సూపరింటెంట్ విజయకుమార్ మాట్లాడుతూ మీరిచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులతో కలిసి ఇరిగేషన్ ఇంజనీర్లు పలు సందర్భాల్లో పర్యటించి సర్వేలు చేశారన్నారు. కబ్జాకు గురైన నీటిపారుదల శాఖకు చెందిన చెరువులను భూములను తప్పనిసరిగా స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కలిస్తే మరిన్ని విషయాలు తెలుస్తాయని తెలిపారు. అధికారులను కలిసిన ఈ ప్రతినిధి బృందంలో ఎస్ రమణ గౌడ్, కె మధుసూదన్,బి నాగరాజు, కే శ్రీనివాసులు ఉన్నారు

## తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలు ఇబ్బందులు లేకుండా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం :** బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద రద్దీ కాకుండాచర్యలు తీసుకోవాలి ఎప్పటికప్పుడు ఎల్డీఎం మానిటర్ చేయాలిటెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి.తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ ఈకేవైసీ వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబం ధించి బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంత పురంనగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్డిఎం నరేష్ రెడ్డి వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు.తల్లికి వందనం పథకం కిందఎన్పీసీఐఅప్డేట్. చేయాలని,ఈకేవైసీ కావాలని,వివిధ రకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియల్ను చేసుకుంటు న్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు,పోస్టాఫీస్‌లకు వస్తున్నారన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఎలాంటి రద్దీకాకుండా.సమయాలను నిర్వహించాలని.అవసరమైతే అదనపు సమయాన్నికేటాయించాలన్నారు.బ్యాంకులు, పోస్టాఫీస్‌లలో షిఫ్ట్ లనుఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉపయోగించి క్యూలను మేనేజ్.చేయాల్సినఅవసరం ఉంద న్నారు.జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బ్యాంక ులు, పోస్టాఫీస్ అధికారులపై ఉందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లను లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈప్రక్రియనుఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు ఇందులో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఎమ్మెల్యే అమిలినేనిని మర్యాదపూర్వకంగా కలసిన సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



**అనంతపురం :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు గారిని వారి నివాసంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు ఎమ్మెల్యే అమిలినేని సైనిక్ వెల్ఫేర్ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో సైనిక్.వెల్ఫేర్.అసోసియేషన్ ప్రెసిడెంట్ సేకూరి అమరనాథ్, వైస్ ప్రెసిడెంట్ దత్తయ్య, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ సహాయ కార్యదర్శి నారాయణ స్వామి సభ్యులు శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారుద

## జ్యోతినగర్ శ్రీవెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బండి సంజయ్ దంపతులు



**కరీంనగర్ :**కరీంనగర్ జ్యోతినగర్ లోని శ్రీమహాలక్ష్మీ గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామివారి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. సతీసమేతంగా స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజారులు బండి సంజయ్ దంపతులకు ఆశీర్వచనం అందించారు. స్థానిక కార్పొరేటర్ బండి రమణారెడ్డితోపాటు పలువురు బీజేపీ నాయకులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జయప్రదం చేయండి

**తాడిపత్రి :** తాడిపత్రి పట్టణం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎమ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆరోవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నార్పల మండలం లో జరుగునున్నాయని ఆ కార్యక్రమంలో ప్రతి కళాకారులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కరపత్రములు విడుదల చేశారు ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడు తూ ప్రాచీనమైన జానపద చెక్కభజన అతి ముఖ్యమైనదని పల్లెల్లో పల్లె ప్రజలు పనులు చేసుకొని సాయంత్రం 6:30 తర్వాత అలచట తీర్చుకొనుటకై కోలాటం చెక్కభజన కార్యక్రమాలు చేస్తూ ఉండేవారని ఆ కళలు రాను రాను అంతరించిపోతున్నాయ ని ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన చెక్కభజన కళాకారుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఇంతవరకు ప్రభుత్వం ఈ చెక్కభజన కళాకారులను గుర్తించలేదని చెక్కభజన కళను వృత్తి



కళ గా ప్రభుత్వం గుర్తించి ఎస్ పుల్లయ్య కు దళిత కళా రత్న బిరుదు ఇవ్వాలని సందర్భంగా ప్రభుత్వాన్ని ఏపీ ఎమ్మార్పీఎస్ గా డిమాండ్ చేశారు.వారికి తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జులై 22వ తేదీ జరుగు శ్రీ కోదండ రామా చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా సీనియర్ చెట్ల భజన గురువు ఎస్ పుల్లయ్య కు అలాగే రంగస్థలం నటులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సే గుర్తింపు పొంది విశిష్టత పురస్కార అవార్డు గ్రహీత నరహరి కు (జే.కొత్తపల్లి నరసింహులు) ఘన సన్మానం ఉంటుందని అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కళాకారునికి ఘనంగా సన్మాన కార్యక్రమం చేస్తున్నామని శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుళ్లాయప్ప తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎం రామాంజనేయులు శ్రీ కోదండరామ చెక్కభజన కళాకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అమ్మలదిన్నె కుళ్లాయప్ప ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మీ రవి బాబు అగ్గిరప్ప ఎమ్మార్పీఎస్ యాడికి రవి డప్పు కళాకారుడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# దళితునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి బాధితున్ని పరామర్శించిన ఏపీ ఎమ్మార్పీఎస్ కమిటీ

**అనంతపురం :** సింగనమల నియోజకవర్గం నార్పల మండలం దుర్గం గ్రామంలో ఎస్సీ కాలనీ నివాస అయిన కే చంద్రమోహన్ గొర్రెల కాపరిగా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు కానీ సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పూలకుంట గ్రామానికి చెందిన బోయ రమేష్ బోయ భూషణ బోయ అనిల్ కురువ ఓబులేసు అను వీరు మాదిగ కులానికి చెందిన కే చంద్రమోహన్ పై విచక్షణారహితంగా దాడి చేసి రాళ్లతో చంపడానికి ప్రయత్నం చేశారు అటువైపు నుంచి వస్తున్న చంద్రమోహన్ భార్య కె మంజుల మరియు చెల్లెలి ప్రసన్న అను వీరు వెళ్లి రక్త గాయాలతో ఉన్న బాధితున్ని హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేయడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాధితున్ని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి మాట్లాడుతూ నిరుపేద దళితున్ని విచక్షణ రహితంగా దాడి చేసి చెయ్యి విరిగి రెండు రాడ్లు వేసి ఆపరేషన్ చేసి చెవికి బలమైన గాయాలు తగిలి 8 కుట్లు పడినా ఒళ్లంతా రక్త గాయాలు అయినా ఇప్పటికి నాలుగు రోజులు అవుతున్న పోలీసు యంత్రాంగం వారు ఎటువంటి విచారణ గాని ఎటువంటి ఎమ్మెల్సీ గాని ఎటువంటి కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అటెంప్ట్ మర్డర్ కేస్ నమోదు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బాధితులు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగా



రామాంజనేయులు యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తూముచెర్ల సాకే నరసింహులు గూగూడు సాయి సూరి తదితరులు పాల్గొన్నారు

# 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ కార్మిక సంఘాల రాస్తారోకో

### కార్మికుల ను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పతనం ఖాయమని హెచ్చరిక

**నంద్యాల జిల్లా :** మే డే స్ఫూర్తితో పోరాడి సాధించు కున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరుతూ సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నూనెపల్లి- కోవెలకుంట్ల జంక్షన్ లో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు అధ్యక్షులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట. మద్దులు, పట్టణ కార్యదర్శి కె. మహమ్మద్ గౌస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి,జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఐఎఫ్టియు నాయకులు చౌడప్ప, ఆనంద్, రాంబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, సిఐటియు నాయకులు జైలాన్, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు వీరితోపాటు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు 70 మందికి పైగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని కార్మికులకు కనీస వేతనాలు



ఇవ్వాలని కోరుతూ లక్షలాదిమంది కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తుంటే అక్కడ ఉన్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొంట సంస్థలకు అనుకూలంగా వ్యవహరించి వేలాది మంది కార్మికులను బలిగొందని ఆ నెత్తుటి మరకలు నుంచి పుట్టిన ఎర్రజెండా నాటి నుండి నేటి వరకు ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పోరాటం చేయడం జరుగుతుందని బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేటర్ సంస్థలకు ఊడిగం చేయడం కోసం కార్మికుల పైన కక్షగట్టి ఎనిమిది గంటలకు పైగా 10 12 నుండి 14 గంటల వరకు పనులు చేయాల్సిందే అని నిర్ణయం చేయడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా చూస్తున్నారు. కానీ కార్మికుల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోవడంలేదని, కేవలం లాభార్జన ధ్యేయంగా పనిచేస్తున్న కార్పొరేటు పెట్టుబడిదారుల సంస్థలకు ప్రభుత్వాలు వత్తాసు పలకడం కార్మికులను నాశనం చేయడం, నయా బానిసలుగా చేయడం కోసమే అని అన్నారు మోడీ ప్రభుత్వం చెప్పిందే తడవుగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ ఆపై 12 నుండి 14 గంటలు పని చేయాలి అని నిర్ణయం కేబినెట్లో తీసుకోవడం సరైంది కాదని వెంటనే కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన ప్రభుత్వమే కార్మికులను రోబోలుగా తయారు చేసే దుర్మార్గమైన విధానాలను మానుకోవాలని లేకుంటే దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు అభివందనములతో దర్శనం లక్ష్మణ్ సిఐటియు పట్టణ అధ్యక్షులు నంద్యాల

# డాక్టర్ రవీందర్ రావు, డాక్టర్ భూంరెడ్డి కుటుంబాలను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్





### ఆర్ఎస్ఎస్ ప్రముఖులు దక్షిణామూర్తిని పరామర్శించిన బండి సంజయ్ బీజేపీ కార్యకర్తలకు పరామర్శ

**కరీంనగర్ :** హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో పర్యటించారు. ప్రముఖ వైద్య నిపుణులు, ఎంతో మందికి వైద్య సేవలందించిన డాక్టర్ సీహెచ్. రవీందర్ రావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కోరెం గ్రామంలోని రవీందర్ రావు కుటుంబాన్ని పరామర్శించా రు. ఈ సందర్భంగా రవీందర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు కరీంనగర్ లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన డాక్టర్ భూంరెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూంరెడ్డి కుమారుడితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ భూంరెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది పేదలకు వైద్య సాయం అందించిన డాక్టర్ భూంరెడ్డి, డాక్టర్ రవీందర్ రావుల మరణం బాధాకరమని ఈ సందర్భంగా బండి సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రముఖులు బూర్ల దక్షిణామూర్తి మాతృమూర్తి ఇటీవల మరణించిన నేపథ్యంలో





పెద్దపల్లి జిల్లా ఎలిగేడు లోని వారి నివాసానికి వెళ్లారు. దక్షిణామూర్తిని పరామర్శించారు. అట్లాగే ఇటీవల మరణించిన కరీంనగర్ లోని గాయత్రినగర్ బీజేపీ బూత్ అధ్యక్షులు వెంకటరమణ కుటుంబాన్ని, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డ చర్లబూత్కూర్ బీజేపీ కార్యకర్త జడ కుమార్ లను సైతం కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు.

# ఆదోని ఎమ్మెల్యే ని భర్తరఫ్ చేయాలి! ఎస్సీ సంక్షేమ సంఘం ఉప్పల చిన్న డిమాండ్



**అనంతపురం :** దళితుల పట్ల ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వైఖరి కూటమి ప్రభుత్వ విధానానికి అద్దం పడుతుందని అనంతపురం జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల చిన్న ఆవేదన చెందుతూ రాతియుగం నాటి సాంప్రదాయాన్ని పాటిస్తూ, కర్నూలు జిల్లా ఆదోని నియోజకవర్గం డాణాపురం గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ని బహిరంగసభలో తనకాళ్లవద్ద,కూర్చోపెట్టుకోవడాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సుమోటోగా తీసుకొని పదవి నుంచి బర్తరఫ్. చేయాలని. తానుచేసినతప్పునుసమర్థించుకోవడంలోభాగంగానేడు కొంతమందిదళితులనువెంటబెట్టుకొని,తాను బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నానని చెప్పి,అంబేద్కర్ని అవమానించారని.ఒకవైపు దళితుని ఘోరంగా అవమానించి,మరోవైపు దళితులను కించపరిచే ఆలోచన తనకు లేదంటూనే దళితుల సమక్షంలో క్షమాపణ కోరడం అతని ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమన్నారు తప్పు చేసిన వ్యక్తి జడ్జి ముందు నిలబడి తాను తప్పు చేశాను క్షమాపణ కోరుతున్నాను అంటే ఊరికే ఇంటికి పొమ్మని చెప్పరు, తప్పుకు తగ్గ శిక్ష వేస్తారు. అట్లనే ఒక వైపు దళితుని అవమానించానని ఒప్పు కుంటూ క్షమాపణ కోరుతున్న ఎమ్మెల్యే అందుకు నైతిక. బాధ్యత. వహిస్తూ తనంతకు. తాను స్వచ్ఛందంగా. రాజీనామా.చేయాలని,లేకుంటే ఆ ఘటనను సుమోటోగా స్వీకరించి హైకోర్టు మానవ హక్కుల కమిషన్ అతనిపైచర్యలుతీసుకోవాలి.ఇలాంటి అసాంఘిక శక్తులను కూకటి వేళ్లతో పెకలించకపోతే, భవిష్యత్తులో మరి కొంతమంది దీనిని ఆదర్శంగా తీసుకునే ప్రమాదం ఉన్నదని తద్వారా మానవ సమాజంతో సంబంధం.లేని ఇలాంటి వ్యక్తులు తమ ఆస్తులను. సంపదను. కాపాడుకోవడానికే చట్టసభలలో ప్రవేశించి ,చట్ట సభలను,ప్రజలను ,సమాజాన్ని వ్యాపారవస్తువుగా. మార్చుకుంటున్నారు. శాసనసభ స్పీకర్ జోక్యం చేసుకొని ఇలాంటి. అసాంఘిక. శక్తులను చట్టసభలకు దూరంగా పెట్టేందుకు అతని ఎమ్మెల్యే పదవిని తొలగించి చట్టసభల కీర్తి ప్రతిష్టలను నిలబెట్టాలని అనంతపురం జిల్లా ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల చిన్న కోరారు

# విద్య ద్వారా నే సమాజంలో పేదరికం దూరం

**ఏవరైనా దొంగలించలేని ఆస్తి ఏదైనా ఉంది అంటే అది ఒక విద్య ఒక్కటే పేదలకు ఎన్ని కష్టాలైనా విద్యార్థులకు పాఠశాలకు పంపేలా ప్రోత్సహించండి.**
**విద్యతోనే సమాజంలో గుర్తింపు విలువ పెంపు.**

**కుందుర్పి, జూన్ 20 :** సమాజంలో ప్రస్తుతం విద్యార్థిని విద్యార్థులకు చదివే దివ్యాస్తంగా దోహద పడుతుందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, విద్య ద్వారానే పేదరికాన్ని దూరం చేసి జయించవచ్చుని, ఆ దిశగా మనం ముందుకు పయనించాలని కుందుర్పి గ్రామ ఎస్ఎంసి, విద్యా కమిటీ చైర్మన్,రాఘవేంద్ర, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక విద్యుత్ కాలనీలో ప్రభుత్వ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఎంసి కమిటీ చైర్మన్, ఎస్బి రాఘవేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థి కిట్లను పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఓబులపతి తిప్పేస్వాములు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్ని కష్టాలు ఉన్న మి పిల్లలకు తప్పకుండా విద్యావంతలను చేసేలా పాఠశాలకు అనునిత్యం పంపేలా ప్రోత్సహించాలని కోరారు. దొంగలించు కొని పోలేని వస్తువు ఏదైనా ఉందంటే అది ఒక్క విద్య మాత్రమే అన్నారు. మనము పిల్లలకు ఆస్తిపాస్తులు ఇవ్వడం కన్నా ఒక్క అమూల్యమైన విలువైన విద్యను ఒకటి అందిస్తే చాలు, అదే రేపు వారి భవిష్యత్తులో వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేస్తుందన్నారు. విద్య ద్వారనే సమాజంలో విలువ, గుర్తింపు వస్తుందని గుర్తు చేశారు.సమాజంలో నీ వ్యక్తికైనా విద్య లేకపోతే అధిక పాఠశాలలో సరస్వతి పూజా కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు ఎస్ఎంసి, చైర్మన్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయురాలు అక్షరాభ్యాసంను విద్యార్థులకు నేర్పించేలా తీర్చిదిద్దారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,సునీత, ఉపాధ్యాయులు, తిప్పేస్వామి, ఎస్ఎంసి, కమిటీ, సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సొంత బాబాయ్ ని బాత్ రూంలో రప్పా రప్పా కోసింది చాలక ఇప్పుడు కార్యకర్తలను కూడా రెచ్చగొడుతున్నారా పరిటాల సునీత

**అనంతపురం :** సొంత బాబాయిని బాత్రూంలో రప్ప రప్ప మళ్లీ ఇప్పుడు కార్యకర్తలు కూడా రెచ్చగొడుతున్నారా అంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వైసీపీ అధినేత జగన్ రెడ్డి పై విరుచకపడ్డారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానం రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టుగా రప్పా రప్పా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలు ఇవేనా అంటూ నిలదీశారు. మీ బాబాయ్ ఇలా



నరికింది చాలక ఇప్పుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ వాఖ్యలతో రెచ్చిపోయి ఏమైనా చేస్తే టీడీపీ నాయకులు కూడా ప్రతి దాడులు చేస్తారని. అప్పుడు అందరి మీద కేసులు పెడుతాయన్నారు. అమాయకమైన కార్యకర్తల్ని జైళ్లు, కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకోవాలని.ఇలాంటి వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజంలో చాలా అనర్థాలు ఉంటాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చిన్న వాట్సప్ మెసేజ్ లు చేస్తే.పోలీసులు తీసుకెళ్లి బట్టలూడదీసి కొట్టారని బూతులు తిట్టిన విషయాన్ని ఏ.కార్యకర్త. మర్చిపోలేదన్నారు.కాబట్టి ఇలాంటి.వారికి అవకాశం ఇవ్వొద్దని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే సునీత కోరారు.

# దానిమ్మ పండు తొక్కలను పడేయకండి.. వాటితో ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

దానిమ్మ పండ్లను తినడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. చూడచక్కని ఎరుపు రంగులో చూడగానే తినాలనిపించేలా ఈ పండ్లు మనకు రహదారుల పక్కన దర్శనమిస్తాయి. అందులో భాగంగానే చాలా మంది దానిమ్మ పండ్లను తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దానిమ్మ పండ్లను తిన్న అనంతరం తొక్కను పడేయకుండా దాంతో టీ తయారు చేసి తాగాలి. దానిమ్మ పండు తొక్కను నీటిలో వేసి మరిగించి కషాయంలా తయారు చేయాలి. ఇలా తయారు చేసి తాగినా కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసేందుకు కూడా దానిమ్మ తొక్క ఎంతగానో పనిచేస్తుంది. ఆర్థరైటిస్ నొప్పులకు..దానిమ్మ పండు తొక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి దానిమ్మ పండ్ల కన్నా తొక్కల్లోనే అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో శరీరంలో అంతర్గతంగా వాపులు తగ్గుతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. అలాగే వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి.దీంతో చర్మంపై ఏర్పడే ముడతలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. దానిమ్మ పండు తొక్కలతో తయారు చేసిన టీ తాగితే ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుతుంది. ఈ టీలో యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.గుండె ఆరోగ్యానికి..దానిమ్మ పండు తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చాలా శక్తివంతమైనవి. ఇవి శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్)ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్)ను పెరిగేలా చేస్తాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. దానిమ్మ పండు తొక్కల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఎంజైమ్లు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయి. శరీరం ఇన్సులిన్ను సమర్థవంతంగా వాడుకునేలా చేస్తాయి. దీంతో షుగర్ తగ్గుతుంది. దీర్ఘకాలంగా తాగితే డయాబెటిస్ను పూర్తిగా అదుపులో ఉంచవచ్చు. దానిమ్మ పండు తొక్కలో టానిన్స్ అనబడే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ టీని సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థలో ఉండే హానికర బ్యాక్టీరియా నిర్మూలించబడుతుంది. దీని వల్ల రోగాలు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి.జ్వరం వచ్చిన వారు..దానిమ్మ పండు తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ టీని సేవిస్తుంటే జీర్ణశక్తి మెరుగు పడుతుంది.



గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే యాంటీ వైరల్ గుణాలు ఇన్ఫెక్షన్లను, జ్వరాన్ని తగ్గిస్తాయి. జ్వరం వచ్చిన వారు ఈ టీని తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఈ తొక్కల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. క్యాన్సర్ కణాలను పెరగకుండా చూస్తాయి. దీని వల్ల పలు రకాల క్యాన్సర్లు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఇలా దానిమ్మ పండు తొక్కలతో టీని తయారు చేసి తాగడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.

# వారంలో ఒక రోజు కచ్చితంగా ఉపవాసం ఉండండి.. ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయంటే..?

వారంలోని ఏడు రోజుల్లో దేవుళ్ల పేర్లు చెప్పి కొందరు ఉపవాసం ఉంటారు. ఆధ్యాత్మిక పరంగా ఉపవాసం ఉంటారు కానీ ఇందులో సైన్స్ కూడా దాగి ఉంది. వారంలోని ఏదో ఒక రోజు ఉపవాసం ఉండడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయని సైన్స్ కూడా చెబుతోంది. ఉపవాసం వల్ల శరీరం అనేక ప్రయోజనాలను పొందవుతుంది. వారంలోని ఏదో ఒక రోజును ఎంచుకుని ఉపవాసం ఉంటే అనేక వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఉపవాసం ఉండడం వల్ల వారం మొత్తం మీద తీసుకునే క్యాలరీల సంఖ్యపై ప్రభావం పడుతుంది. దీంతో శరీరం క్యాలరీల కోసం కొవ్వును కరిగిస్తుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అలాగే వారంలో ఒక రోజు ఉపవాసం ఉంటే ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి.కొవ్వు కరుగుతుంది..సాధారణంగా మనం రాత్రి తిన్న తరువాత ఉదయం వరకు మన శరీరం ఖాళీగా మారుతుంది. దీంతో శక్తి కోసం చూస్తుంది. అయితే అలాంటి సమయంలో ఉపవాసం ఉంటే శరీరం శక్తి కోసం కొవ్వును కరిగిస్తుంది. అలా కనీసం మరో 12 గంటల పాటు ఉన్నా చాలు, కొవ్వు కరిగే ప్రక్రియ పెరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ముఖ్యంగా పొట్ట దగ్గర, తొడల దగ్గర ఉండే కొవ్వు కరుగుతుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. కనుక వారంలో ఒక రోజు ఉపవాసం చేసే విధంగా నియమాన్ని పెట్టుకుని కచ్చితంగా దాన్ని పాటించండి. ఎంతో ప్రయోజనం లభిస్తుంది. వారంలో ఒక రోజు ఉపవాసం చేస్తే ఆకలి హార్మోన్లు నియంత్రణలో ఉంటాయి. ఆహారం ఎంత తినాలి అనే విషయంపై నియంత్రణ సాధిస్తారు. దీంతో ఎక్కువ ఆహారం తీసుకోకుండా జాగ్రత్త పడవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.షుగర్ లెవల్స్ అదుపులో..వారంలో ఒక రోజు ఉపవాసం ఉండడం వల్ల క్లోమగంథ్రికి విశ్రాంతి లభిస్తుంది. దీంతోపాటు శరీరం ఇన్సులిన్ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ చేసే సమయంలో మందులను వాడకూడదు. లేదంటే షుగర్ లెవల్స్ మరీ అధికంగా పడిపోతే ప్రాణాంతకం అయ్యే అవకాశాలు ఉంటాయి. ఈ విషయంలో డాక్టర్ సలహా పాటించడం ఉత్తమం. వారంలో ఒక రోజు ఉపవాసం పాటించడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.కీళ్ల నొప్పులు, వాపులకు.. వారంలో ఒక రోజు ఉపవాసం ఉంటే శరీరం తనకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. పాత కణాల స్థానంలో కొత్త కణాలను నిర్మిస్తుంది.దీంతో అన్ని అవయవాలు మళ్లీ పునరుత్తేజం చెంది యాక్టివ్గా మారుతాయి. ముఖ్యంగా చర్మం మరమ్మత్తులకు గురవుతుంది.కొత్త కణాలు వచ్చి కాంతివంతంగా కనిపిస్తారు. యవ్వనంగా మారిపోతారు.చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఉండే వాపులు తగ్గిపోతాయి. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు. ఇలా ఉపవాసం ఉండడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్లకు



**కరీంనగర్ :** ఇటీవల నియమితులైన సంవిధాన్ బచావో కమిటీ ఛైర్మన్ శ్రీ పి. వినయ్ కుమార్ గారి ఆదేశాల మేరకు, ఒక ముఖ్య సమావేశం గాంధీ భవన్లో ,TPCC కార్యాలయం లోఈ సమావేశంలో 60 అసెంబ్లీ కోఆర్డినేటర్లు మరియు కొత్తగా నియమితులైన MLC అద్దంకి దయాకర్ గారు మరియు 16 కమిటీ సభ్యులు పాల్గొంటారు. ఇప్పటిదాకా జరిగిన పనితీరు పై సమీక్ష మరియు భవిష్యత్ కార్యాచరణ అమలు ప్రణాళికపై చర్చ జరగనుంది.ఈ కార్యక్రమం లొ పీసీసీ కార్యదర్శి లిజై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్ పాలుగోన్నారుధన్యవాదములు,రుద్ర సంతోష్ కుమార్

# నారా భువనేశ్వరమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

**అనంతపురం :** యన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలందిస్తూ ఎంతో మంది జీవితాలలో వెలుగు నింపి పేద కుటుంబాలకు అండగా నిలిచిన మా.భువనమ్మ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అని సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ మీ నిబద్ధత, దార్శనిక నాయకత్వం మరియు విలువలతో నడిచే విధానం ప్రతిరోజూ మాకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మీకు నిరంతర విజయం,మంచి ఆరోగ్యం మరియు అపారమైన ఆనందంతో నిండిన సంవత్సరం కావాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నామని సింగనమల శాసనసభ్యు లు బండారు శ్రావణి శ్రీ శుభాకాంక్షలు తెలిపారు



# నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్ టి. మహేష్

**అభినందించిన ఎస్సై మల్లికార్జున**



**కర్నూలు :** :కర్నూలు నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో,కల్కూర హోటల్, వెంకటరమణ కాలనీ అడ్డాకు చెందిన టి.మహేష్ అనే ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు.వివరాలు ఇలా ఉన్నాయి...నగరంలోని కొత్తపేటకు చెందిన మహిళా లావణ్య రైల్వే స్టేషన్ నుంచి కొత్తపేటకు టి.మహేష్ ఆటోలో ప్రయాణం చేశారు.ఈ నేపథ్యంలో ఆమె ఆటో దిగుతూ మహేష్ ఆటోలో రూ. 40వేలు విలువ చేసే వివో ఫోన్ ను మర్చిపోయింది.తిరుగు మార్గంలో మహేష్ తన ఆటోను పరిశీలన చేయగా ఆటోలో వివో ఫోన్ ఉన్నట్లు గుర్తించాడు. తక్షణమే ఆటో యూనియన్ నాయకులు దూదెకొండ కుమార్ కు సమాచారం ఇవ్వడంతో వెంటనే రెండవ పట్టణ పోలీసులకు సమాచారం అందించి,ఎస్సై మల్లికార్జున చేతుల మీదుగా బాధితురాలు లావణ్య కు ఫోన్ అందించారు.అనంతరం ఎస్సై మల్లికార్జున,ఆటో డ్రైవర్ టి.మహేష్ ను అభినందించారు.ఈ కార్యక్రమం సిఐటియు ఆటో నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు

# 550. క్వింటాల వరి విత్తనాలు సిద్ధం

**అడ్డతీగల :** అడ్డతీగల మండలంలో రైతులకు సబ్సిడీపై అందించేందుకు 550. క్వింటాల వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని అగ్రికల్చర్ ఆఫీసర్ శివ శ్రీనివాస్ తెలిపారు. తుంగ మడుగులు. తిమ్మాపురం. ఎల్లవరం. దుచ్చర్తి. గుండోలు కేంద్రంలో భద్రపరిచామన్నారు. మిగిలినవి కేంద్రాలకు త్వరలోనే వస్తాయన్నారు. మొలకల శాతం పరిశీలించి పంపిణీ చేస్తామని తెలిపారు



# మీ శరీరంలో కొలెస్ట్రాల్ మరీ అధికంగా ఉందా.. అయితే ఈ ఆహారాలను తినాల్సిందే..!

కొలెస్ట్రాల్ అనగానే మన శరీరంలో ఇది ఒక్కటే ఉందని చాలా మంది భావిస్తారు. కానీ మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి చెడు కొలెస్ట్రాల్. దీన్నే ఎల్డీఎల్ అంటారు. ఇంకొకటి మంచి కొలెస్ట్రాల్. దీన్నే హెచ్డీఎల్ అంటారు. మనం రోజూ వ్యాయామం చేయకపోయినా, అనారోగ్యకరమైన ఆహారాలను తింటున్నా, అధికంగా బరువు పెరిగినా, మద్యం సేవించినా, పలు ఇతర కారణాల వల్ల మన శరీరంలో కొవ్వు అధికంగా చేరుతుంది. ఇది ఎల్డీఎల్గా మారుతుంది. ఎల్డీఎల్గా మారిన కొలెస్ట్రాల్ రక్త నాళాల్లో అడ్డుపడి హార్ట్ ఎటాక్ వచ్చేలా చేస్తుంది. కనుక మనం ఎల్డీఎల్ను ఎల్లప్పుడూ నిర్దిష్టమైన స్థాయిలో ఉంచుకోవాలి. అందుకు గాను హెచ్డీఎల్ పనిచేస్తుంది. శరీరంలో హెచ్డీఎల్ అధికంగా ఉంటే ఎల్డీఎల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఇక ఎల్డీఎల్ను తగ్గించేందుకు పలు ఆహారాలు కూడా పనిచేస్తాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.ఓట్స్, బార్లీ..రోజూ ఉదయం బ్రేక్ఫాస్ట్లో భాగంగా మీరు తినే ఇడ్లీ, దోశ, పూరీలకు బదులుగా ఓట్స్ను ఆహారంలో భాగం చేసుకోండి. వీటిల్లో ఉండే ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కొవ్వును తగ్గిస్తాయి. ఎల్డీఎల్ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఓట్స్ను మీరు పాలలో వేసి కలిపి తీసుకోవచ్చు. లేదా ఓట్స్తో ఉప్మా, ఓట్ మీల్ చేసి తినవచ్చు. ఎంతో రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్యాన్ని కూడా అందిస్తాయి. బార్లీ గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు ఒక గ్లాస్ మోతాదులో తాగుతుండాలి. ఇలా చేస్తున్నా కూడా కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా ఎల్డీఎల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది.పెసలు, పండ్లు..కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్, నల్ల శనగలు, కాబూలీ శనగలు, పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి కూడా ఎల్డీఎల్ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి. పప్పు దినుసుల్లో ముఖ్యంగా పెసలను రోజూ తినాలి.ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్ను గణనీయంగా అదుపులో ఉంచుతాయి. ఆయుర్వేదంలో పలు చికిత్సలు చేసేటప్పుడు రోగులకు కేవలం పెసలను మాత్రమే తినాలని చెబుతుంటారు. పెసల శక్తి అటువంటిది. నెల రోజుల పాటు పెసలను తింటే మీ శరీరంలో కొలెస్ట్రాల్ అన్నది ఉండదు.వీటిని ఉడకబెట్టి లేదా మొలకల రూపంలో తినవచ్చు.యాపిల్, స్ట్రాబెర్రీలు, నారింజ వంటి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తరచూ తింటున్నా కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి.ఎల్డీఎల్ అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..ఎల్డీఎల్ను అదుపు చేసేందుకు మోనో అన్శాచురేటెడ్, పాలీ అన్శాచురేటెడ్ కొవ్వులు ఉన్న ఆహారాలను తినాలి. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఎల్డీఎల్ను తగ్గిస్తాయి. ఈ ఆహారాల విషయానికి వస్తే అవకాడోలు ముఖ్యపాత్ర పోషిస్తాయి.అవకాడోలను తింటుంటే ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు ఫైబర్ కూడా లభిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బెజ్జూర్ కౌటల మండల కేంద్రంలలో నాణ్యత లేని వాటర్ ప్లాంట్స్: తనిఖీ అధికారులు మౌనం...



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జూన్ 20:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటల, బెజ్జూర్ మండల కేంద్రంలలో ఆహార నీటి సరఫరాలో నాణ్యత కరువైందని, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలాలలో పని చేస్తున్న చాలా వాటర్ ప్లాంట్లు కనీస ప్రమాణాలను పాటించకుండా యాజమానుల ఇష్టానుసారంగా నడుస్తున్నాయని, పరిశుభ్రత, నీటి గుణనిల్వల పరీక్షలు వంటి కీలక నియమాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉన్నా, ఆయా ప్లాంట్లు వాటిని గాలికొ దిలేస్తున్నారనిరని,అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం స్థానిక ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోందని,ప్రజా ఆరోగ్యానికి హానికరమైన ఈ పరిస్థితిని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే గమనించి, నియమావళిని అమలు చేయించాలని, అవసరమైన నిబంధనలు అమలులోకి తీసుకురావడంతో పాటు, నిబంధనలు పాటించని ప్లాంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

# ఐటిఐ రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జూన్ 20** 20025 - 2026 విద్యా సంవత్సరం కి సంబంధించి మన్యం పార్వతీ పురం జిల్లా కు సంబంధించి సీట్ల భర్తీకై రెండో విడత ప్రవేశాలు కొరకు విద్యార్థులు జూన్ 18 నుండి జూలై 15వ తేది సాయంత్రం 5 గంటల సమయం మించకుండా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ గంటల్లోపు తీసుకోవలెను. అప్లికేషన్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ వెబ్సైట్ http://iti.ap.gov.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తదుపరి తమ రిజిస్ట్రేషన్ ఐడీ స్లిప్ ప్రింట్ తీసుకొని మీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నీ దగ్గరలో ఉన్న ఏ ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ లోనైనా వెరిఫికేషన్ చేయించుకొని ఎప్పుడూ చేయించుకోవాలి. లేనియెడల వారి యొక్క డీటెయిల్స్ మెరిట్ లిస్టులో కనబడవు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకున్నవారు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జూన్ 21న సాలూరు ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో నిర్వహించే కౌన్సిలింగ్ కు హాజరు కావలెను. లేదా ప్రైవేట్ ఐటిఐ లకు దరఖాస్తు చేసుకున్న యెడల ప్రవేశం కొరకు జూన్ 23న నిర్వహించు కౌన్సిలింగ్ కి ఏ ఐ టి ఐ లో దరఖాస్తు చేసుకుంటా ఆ ఐటిఐ కి హాజరు కావాల్సిందిగా సాలూరు ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ కన్వీనర్ బి శ్రీనివాసాచారి తెలిపారు. అభ్యర్థులు మొబైల్ నెంబర్ ఈమెయిల్ ఐడి పెట్టు పరిస్థితుల్లో మార్చకూడదు. అభ్యర్థి ఆధార్ కార్డు వివరాలు 10వ తరగతి సర్టిఫికెట్ వివరాలు ఒకేలా ఉండేటట్టు చూసుకోవాలి. ఇతర వివరాల కొరకు 9052508903, 8886789002 నంబర్లకు సంప్రదించగలరు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్‌లు పంపిణీ చేసిన:-హెూంగార్డు బండివార్ గోవింద్



**మద్నూర్: జూన్ 20,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలనికి చెందిన హెూంగార్డు బండివార్ గోవింద్ సేవలు మారువలేనివాని ఉపాధ్యాయులు కొనియాడారు.మండల కేంద్రంలో పోచమ్మ గాల్లి, రథం గల్లీలలోని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి, ఆయన విద్యార్థుల కు నోట్‌బుక్‌లు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర సామగ్రిని పంపిణీ చేశారు.గత పది సంవత్సరాలుగా బండివార్ గోవింద్ హెూంగార్డ్ విద్యార్థులకు నోటు పుస్తకాలు విరాళంగా అందజేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు..

### లాసెట్ ఫలితాలు విడుదల :ఉత్తీర్ణత సాధించిన మాజీ డిప్యూటీ సీఎం పిడిక రాజన్న దొర, సర్టిఫైడ్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ పాణిగ్రాహి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు జూన్ 20,** జూన్ 5న లాసెట్ ఎగ్జామినేషన్ జరిగింది. జూన్ 19 సాయంత్రం పరీక్ష ఫలితాలు విడుదల చేశారు.27 వేల,2 వందల మంది రాశారు.20 వేల 8 వందల 26 మంది ఉత్తీర్ణత సాధించారు.మాజీ డిప్యూటీ సీఎం పిడిక రాజన్న దొర 73 మార్కులతో 6072 వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు.సర్టిఫైడ్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్ శర్మ పాణిగ్రహి 79 మార్కులతో 3872 వ ర్యాంకు సాధించారు.42 మార్కులు వస్తే పాస్ అయినట్టు లెక్క.3 ఏళ్ళ లా కోర్సు పూర్తి చేస్తామని విజేతలు ఇరువురు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచడమే బడి బాట లక్ష్యం

**మండల విద్యాధికారి సీతాలక్ష్మీ**



**ధర్మపురి:జూన్ 20** జగిత్యాల జిల్లా ధర్మ పురి మండలం కమలాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రో జయ శంకర్ బడి బాట ముగింపు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ధర్మపురి మండల విద్యాధికారి సీతాలక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీతాలక్ష్మీ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం పాఠశాలలో ప్రవేశాల సంఖ్య పెంచడమే బడిబాట లక్ష్యం అని అన్నారు.బడిబాట కార్యక్రమం విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు గ్రామా ప్రజలకు ప్రతి ఒక్కరికి ధర్మపురి మండల విద్యా శాఖ తరుపున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్,ప్రీతి,ఆసిఫ్,రాజేష్,సూర్య తేజ, సంపూర్ణ, సట్ట0శెట్టి అనిల్

# తడ్కల్ లో భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సు

**నేటితో ముగియనున్న భూ భారతి చట్టం 2025, అవగాహన సదస్సులు ఎమ్మార్వో సి భాస్కర్**





**సంగారెడ్డి,కంగ్టి,జూన్ 20** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 ప్రకారం రైతు సోదరులు తరచుగా భూ సమస్యల కొరకు తిరిగి వేసారకూడదన్న సదుద్దేశంతో,గ్రామ గ్రామాన రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం 2025 ద్వారా రైతుల యొక్క సమస్యను తెలుసు కొని సత్వర పరిష్కారం చేసే దిశగా గ్రామ రెవిన్యూ సదస్సు లను నిర్వహించి,సమస్యల అర్జీలు తీసుకుని పరిష్కరిస్తామని ఎమ్మార్వో సి భాస్కర్, అన్నారు.భూ అవకతవకల విషయంలో భూ యజమానులు మీ సమస్యల సర్వ ఆధారాలతో అర్జీలు ఇచ్చినట్లయితే సమస్య పరిష్కరించడానికి ఇబ్బంది కాకుండా ఉంటుందని అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రైతు సోదరులు తమ సమస్యల అర్జీలు ఇచ్చిన వాటినన్నిటిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిమట సమస్యలను పై అధికారుల ఆదేశాల అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు గతంలో ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అవకతవకలను భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రికార్డులను సరి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ ముగ్ని నాయబ్ తాసిల్దార్,ఆర్ఐ మలేష్వారెడ్డి, ఎండి తాజుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ గుండు మోహన్, రావుఫ్,వినోద్, గోపాల్,మలేష్, ప్రవీణ్,శ్రీనివాస్, మాణిక్యం,మల్లేష్, సంజయ్, సాయిలు,శంకర్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ గడ్డం వంశీ



**ఓదెల: జూన్ 20** పెద్దపెల్లి జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజల గుండెల్లో కాక ఉన్నారని, ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతామని అన్నారు. మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు.
తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి చర్చిస్తామని హామీ ఇచ్చారు. తాను తన తండ్రి మంత్రి వివేక్ పెద్దపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తామని , ఎంపీ ఫండ్స్ నుండి ఆలయనికి నిధులు మంజూరు చేస్తామని,రైల్వే స్టేషన్ అభివృద్ధి , పలు రైలు ఆగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ , అల్లం సతీష్ ,పాచిమాట్ల శ్రీనివాస్ , బండి సది ,వంగ రవీందర్ ,సతురి రవి , వెంకట్ రెడ్డి ,సురేష్ , గుండేటి రాహుల్ , ప్రభకర్ , రాజేష్ ,ఆవుల ముత్తయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు భద్రతకు..శక్తి యాప్ ఏఎస్ఐ శ్రీనివాసరావు



**జూన్ 20. పార్వతిపురం మన్యం జిల్లా** పార్వతీపురం జాన్ 20:-రాష్ట్రంలో మహిళలకు చిన్నారులకు భద్రత కోసమే పోలీస్ విభాగం ప్రత్యేకంగా శక్తి యాప్ ప్రవేశపెట్టిందని ఏఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఉన్న వేదాంత జూనియర్ కళాశాలకు వెళ్లి విద్యార్థిని, విద్యార్థులతో ముఖా ముఖ మాట్లాడి ప్రతి ఒక్క మహిళ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని పిలుపునిస్తూ, ఆపదలో మహిళల కు నిరంతరం శక్తి యాప్ పేరుతో ఫోన్ నెంబర్ ఉంటాదని 7993485111 ఈ నెంబర్ కి ఆపదలో ఎవరైనా మహిళలు, చిన్నారులు ఉంటే వెంటనే సంప్రదించాలని నిరంతరం శక్తి టీం అందుబాటులో ఉంటాదని విద్యార్థులకు, చిన్నారులకు మహిళలకు తెలిపారు.అనంతరం యువతి, యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని సైబర్ క్రైమ్ గంజాయి, కైన, గుట్కా, సారా,మొదలైన వాటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరియు ముఖ్యంగా చెడు వ్యసనాలకు విద్యార్థులు బానిస కావద్దని విద్యార్థుల్లో ఎవేర్నెస్ ప్రోగ్రాం భాగంలో ప్రతి కాలేజీలో జరుపుతున్నామని ఏఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం విద్యార్థులకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఎస్ శ్రీనివాస రావుతో పాటు సిబ్బంది కాలేజీ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ తోపాటు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# సిర్పూర్(టి)లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**పాఠశాల విద్యార్థుల కు పెన్నులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**







**సిర్పూర్ టౌన్:జూన్ 20,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించు కొని అట్టి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్, సిర్పూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ ఇనాత్ అలీ మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూరె శంకర్, వికలాంగుల జిల్లా అధ్యక్షులు ఇప్ప రవిశంకర్ కోయాడా రమేష్ గౌడ్, యూత్ నాయకులు మహేష్, బుడే మోతీరాం, మీడియా ఇంచార్జ్ మహేష్, రత్నాకర్,బోర్కుట్ బాలాజీ,చందులతో కలిసి కాంగ్రెస్ అగ్ర నాయకులు భావి భారతానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేకు కట్ చేసి జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించిన అనంతరం ఉన్నత పాఠ శాల విద్యార్థిని విద్యార్థు లకు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ షకీల్ మాట్లాడు తూ! దేశంలో ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తున్న నియంత ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తున్న పోరాట యోధుడు ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. భావి భారత దేశానికి కాబోయే ప్రధాని దేశ భవిష్యత్తు కోసమే అనంతరం తపిస్తూ భారత్ జోడా యాత్ర ద్వారా దేశమంతా పాదయాత్ర చేసి ప్రజలను చైతన్య పరిచి వారి సమస్యలను తెలుసుకుంటూ పార్ల మెంట్ లో వినిపించే ఏకైక ప్రజా నాయకులు రాహుల్ గాంధీని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్య కర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి.**



**చెన్నారావుపేట: 20 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం,అమీనాబాద్ తండాలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గృహ నిర్మాణ హక్కు పత్రాలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, ఎంపీడీవో శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మాట్లా డుతూ:ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగు తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అంద జేస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి పేద వాడికి ఇండ్లు ఇస్తుం దని 4 విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగు తుందని వెల్లడించారు. నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నిర్మా ణం పత్రాలు ఇచ్చి భూమి పూజ కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,అమీనాబాద్ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవి, మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి,దారావత్ రాములు, మాజీవార్డు మెంబర్స్ జాటోత్ రఘు,ధరావత్ బీమా,ఈర్య పాల్గొన్నారు.

## బెజ్జూర్ మండలం కేంద్రంలో ఎమ్మార్పిస్ అనుబంధ సంఘాల సమావేశం, కమిటీల నియామపకం

**జిల్లా ఇంచార్జుల మంత్రి,మల్లేస్ మాదిగ, గుండా తామస్ ఆధ్వర్యంలో..**



**బెజ్జూర్:జూన్ 20** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రం లో జిల్లా ఇంచార్జుల గుండా తామస్, మాదిగ, మంత్రి మల్లేష్ ఆధ్వర్యంలో సుమేవేశం నిర్వహించికమిటీలను ఎన్నుకున్న రు.బెజ్జూర్, పెంచికల్ పేట్, చింతల మానేపల్లి కో ఆర్డినేటర్ లు గా, నిట్టూరి శ్రీశైలం,చిప్ప కుర్తి దేవాజీ,.నియమించారు. బెజ్జూర్ ఇంచార్జి గా అడ్డురి రాజేష్.గా. తోటపల్లి సత్యనారాయణ, దాసరి రమేష్, రాముల్లా వైకుంఠము, చిప్ప కుర్తి జీవన్, వెంకటి, ఆరెపల్లి నగేష్. ప్రశాంత్ మాదిగలు ఇంచార్జులు గా నియమించారు. కమిటీ లు గ్రామాల్లో కమిటీలు వేసి జులై 7నఎమ్మార్పి ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా విధుల లో, గ్రామాల లో జెండాఎగుర వేయాలనిసూచించారు.

## యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం - సీనియర్ డాక్టర్ జయశ్రీ




**హైదరాబాద్ : జూన్ 20,** ప్రతీ ఒక్కరూ క్రమం తప్పకుం డా ప్రతీ రోజూ యోగా సాధన చేసు కొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని అమీరపేట్ లోని ఆయుష్ హాస్పిటల్ లో పని చేస్తున్న సీనియర్ డాక్టర్ ఎన్. జయశ్రీ తెలియజేశారు. జూన్ నెల ఇరవై ఒకటవ తేదీన జరిగే అంతర్జాతీ య యోగా దినోత్సవ సందర్భంగా అమీరపేట్ లోని ఆయుష్ హాస్పిటల్ లో శుక్రవారం ఉదయం యోగా ఇన్స్ట్రక్టర్ లు ఆర్ . సంతోష్ ,జి. చైతన్య వారి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మరియు ఇతర జనాలకి యోగా మీద అవగాహన కల్పించి , ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా యోగా సాధన చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యోగా సాధకులు ఆశా కార్యకర్తలు ఎంతో సంతోషంగా యోగా చేస్తారని చెప్పారు

## ఏజ్ ఫ్రాడ్‌కు చెక్.. ఇకపై అండర్-16 క్రికెటర్లకు 'సెకండ్ బోన్' టెస్టు

క్రికెట్ అనే కాదు పలు ఆటల్లో కొందరు ఆటగాళ్ల వయసుపై వివాదాలు తలెత్తడం చూశాం. ఐపీఎల్ 18 వ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ కూడా ఏజ్ ఫ్రాడ్ ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అంతేకాదు అండర్ -16 ఆటగాళ్లను తదుపరి సీజన్‌లో వయసు పైబడిందనే కారణంతో అనుమతించడం లేదు. దాంతో, ఈ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై జూనియర్ స్థాయిలో ఏ క్రికెటర్ కూడా వయసును కప్పిపుచ్చకుండా వైద్యపరీక్షలను కఠినతరం చేసింది. ఇప్పటివరకూ 14-16 ఏళ్ల అబ్బాయిలకే బోన్ టెస్ట్ జరిపేవారు. ఈ పరీక్షలో నిర్ధారణ అయిన వయసుకు ఒక ఏడాదిని కలిపేవారు. అంటే.. ఉదహరణకు ఒక ఆటగాడి వయసు 14.3 సంవత్సరాలు అనుకోండి.. బీసీసీఐ ప్రకారం అతడికి 15.3 సంవత్సరాలు ఉన్నట్టుగా పరిగణిస్తారు. దీన్నే మ్యాథమేటికల్ ఏజ్ అని పిలుస్తారు.ఎంపిక సమయంలో జూనియర్ స్థాయిలో ఆటగాళ్ల ఎంపిక సమయంలో బోన్ టెస్టు చేస్తారు. ఈ పరీక్షలో వారి వయసును పక్కాగా లెక్కించడం సాధ్యమవుతుంది. అయితే..ఈ ఏడాది అండర్ -16 టీమ్‌లో ఆడిన వాళ్లు తదుపరి సీజన్ సమయానికి వయసు 17క చేరడంతో



అనర్హతకు గురవుతున్నారు. అందుకు.. ఇకపై వీళ్లకు సెకండ్ బోన్ టెస్టు జరపాలని బీసీసీఐ నిర్ణయించింది. ఈ టెస్ట్‌ను 16 ఏళ్లున్న అబ్బాయిలకు, 15 ఏళ్లున్న అమ్మాయిలకు నిర్వహిస్తామనిసమయంలో జూనియర్ స్థాయిలో ఆటగాళ్ల తెలిపింది.వైభవ్ సూర్యవం శీఎముకల సాంద్రత, పరిమాణం వంటివి నిర్దేశించిన పరిమాణం కంటే ఎక్కువ ఉంటే వాళ్లను పక్కనపెట్టాలని బోర్డు సెలెక్టర్లకు సూచించనుంది. అందుకే కానీ, దాంతో, భవిష్యత్‌లో ఏజ్ ఫ్రాడ్ అనే విషయమే తెరపైకి రాదని బీసీసీఐ భావిస్తోంది. తద్వారా అండర్ -16 ఆటగాళ్లకు రెండోసారి బోన్ టెస్ట్ చేయడం ద్వారా వాళ్ల వయసును తెలుసుకొని.. టోర్నీలో ఆడేందుకు అవకాశం కల్పించనుంది. మామూలుగా ప్రతిసారి దేశవాళీ సీజన్ ప్రారంభం ముందు అందరికీ ఎక్స్- రే ద్వారా ఏజ్ టెస్టు నిర్వహిస్తారు. ప్రతి రాష్ట్రం నుంచి 40-50 మంది అబ్బాయిలకు, 20-25 మంది అమ్మాయిలకు ఈ టెస్టు నిర్వహిస్తారు.

## మార్కెట్లోకి వివో వై400 ప్రో 5జీ.. ప్రారంభ ధర రూ.౨౪,౯౯౯

చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో (%ఎఱజశీ%) తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో (%ఎఱజశీ`400 ూతీశీ%)ని శుక్రవారం భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టంతో పనిచేసే ఈ ఫోన్ గతేడాది విడుదలైన వివో వై300 ప్రో స్మార్ట్ ఫోన్‌కు అడ్వాన్స్‌డ్ వర్షన్.6.77 అంగుళాల %ూవీూజుణ% డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్, ఆంగ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టం, 50 మెగాపిక్సెల్ డ్యూయల్ రియర్ కెమెరా, 32%వీూ% ఫ్రంట్ కెమెరా, 90 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్, 5500 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఆకర్షణీయమైన ఫీచర్లతో ఇది అందుబాటులోకి వచ్చింది. ఇందులో 3%ణ% కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 5జీ నెట్‌వర్క్ సపోర్ట్, %ఱూ%65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి.దీని ధర విషయానికొస్తే బేస్ వేరియంట్ అయిన 8 జీబీ ర్యామ్ం128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ మోడల్ ధర రూ.24,999 కాగా, 8 జీబీ




ర్యామ్ం256 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ మోడల్ కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్, ధర రూ.26,999గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఫోన్ జూన్ 27 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. ప్రీ బుకింగ్‌లు నేటి నుంచే ప్రారంభమవుతాయి. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో ఫెస్టివల్ గోల్డ్, ఫ్రీ స్టైల్ వైట్, నెబులా పర్పుల్ కలర్ వేరియంట్లలో లభిస్తుంది.

# గిల్‌కు మద్దతివ్వాలి: సచిన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌కు మెరుగైన అవకాశాలున్నాయని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వ్యాఖ్యానించాడు. ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ జేమ్స్ అండర్సన్‌తో కలిసి గురువారం ట్రోఫీని ఆవిష్కరించిన సచిన్ సిరీస్‌పై పలు కీలక విషయాలు పంచుకున్నాడు. 'భారత క్రికెట్ ప్రస్తుతం పరివర్తన దశలో ఉంది. తీసుకునే నిర్ణయాలపై దృష్టి పెడుతూ బయట జరుగుతున్న విషయాలను కొత్త కెప్టెన్ గిల్ మరిచిపోవాలి. భారత కెప్టెన్‌గా తీవ్ర ఒత్తిడి ఉంటుంది.వీటన్నింటిని తట్టుకుంటూ ముందుకు సాగాలి. ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వ్యూహాలు రచించాలే తప్ప..డ్రెస్సింగ్ రూమ్ బయట జరుగుతున్న వాటని పట్టించుకోకూడదు. కెప్టెన్‌గా నిరూపించుకునేందుకు గిల్‌కు సమయం ఇవ్వడంతో పాటు అందరూ మద్దతు ఇవ్వాలి. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా కెప్టెన్



మరిచిపోవాలి. భారత కెప్టెన్‌గా తీవ్ర ఒత్తిడి ర్ణయాలు ఉండాలి. అంతేగానీ ఎవరు పడితే వారు చెప్పినట్లు వింటే మూల్యం చెల్లించుక "వాల్సి ఉంటుంది' అని అన్నాడు.

## 16 బిలియన్ పాస్‌వర్డ్స్ లీక్.. గూగుల్ సహా అనేక సంస్థల యూజర్ డాటా బట్టబయలు

ఇంటర్నెట్ డెస్క్: ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 16 బిలియన్‌ల పాస్‌వర్డ్స్, ఇతర లాగిన్ క్రెడెన్షియల్స్ బహిర్గతమవడం ప్రస్తుతం సైబర్ ప్రపంచంలో సంచలనం రేకెత్తిస్తోంది. గూగుల్, యాపిల్, గిట్ హబ్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ మొదలు ప్రభుత్వ సర్వీసుల వరకూ అనేక సంస్థల్లోని యూజర్ల లాగిన్ క్రెడెన్షియల్స్ బయటకుపొక్కడం కలకలం రేపుతోంది. ఈ మేరకు ఫోర్బ్స్ ఓ సంచలన నివేదిక వెలువరించింది.ఇప్పటికే 184 మిలియన్ యూజర్ రికార్డులు బట్టబయలు అయినట్టు సైబర్ నిపుణులు ఇటీవల ప్రకటించారు. ఇప్పుడు ఏకంగా 16 బిలియన్ లాగిన్ వివరాలు బహిర్గతమవడంపై సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోర్బ్స్ పత్రిక కథనం ప్రకారం, లాగిన్ వివరాలకు సంబంధించి 30 డాటా సెట్స్ బయటపడ్డాయి. ఒక్కో సెట్‌లో 3.5 బిలియన్ వివరాలు ఉన్నాయి. సోషల్ మీడియా లాగిన్ వివరాలు, వీపీఎన్ లాగిన్ డీటెయిల్స్‌తో పాటు కార్పొరేట్, డెవలపర్ వేదికల లాగిన్ వివరాలు కూడా ఈ డాటా సెట్స్‌లో ఉన్నాయి.ఛానల్ ఫాలో అవ్వండిఇదేమీ సాధారణమైన లీక్ కాదని సైబర్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ డాటాను భారీ స్థాయిలో దుర్వినియోగపరిచే ఆస్కారం ఉందని అంటున్నారు. వీటిని ఆయుధంగా మలిచే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఫిషింగ్ ఎటాక్స్, అకౌంట్



టేకోవర్స్, బిజినెస్ ఈమెయిల్ కాంప్రమైజ్ ఎటాక్స్‌కు వినియోగించే అవకాశం ఉందని అంటున్నారు. అత్యంత విలువైన లాగిన్ క్రెడెన్షియల్స్ కూడా ఇలా బహిర్గతమవడంతో దీర్ఘకాలిక పరిణామాలు ఉంటాయని కీపర్ సెక్యూరిటీ కోఫౌండర్, సీఈఓ డేరెన్ గుసియోన్ హెచ్చరించారు.ఇలాంటి దాడుల జరిగే అవకాశం ఉందని గూగుల్ లాంటి సంస్థలు ముందే ఊహించాయి. యూజర్లు తమ డిజిటల్ అకౌంట్స్‌కు తాళం వేసుకునేందుకు పాస్‌వర్డ్స్, టూ ఫాక్టర్ ఆథెంటికేషన్‌లకు బదులు పాస్‌కీలు వాడాలని చెబుతున్నాయి.ఏమిటీ పాస్‌కీఇది బయోమెట్రిక్ ఆధారంగా పనిచేసే గుర్తింపు ధ్రువీకరణ వ్యవస్థ. పాస్‌వర్డ్ వినియోగం ఇక ఎంత మాత్రం సురక్షితం కాదని భావిస్తున్న అనేక డిజిటల్ సంస్థలు పాస్‌కీల వైపు మళ్లుతున్నాయి. పాస్‌కీతో యూజర్లు స్మార్ట్‌ఫోన్ల ద్వారా తమ బయోమెట్రిక్ ధ్రువీకరించుకున్నాకే లాగిన్ అయ్యే అవకాశం కలుగుతుంది. పాస్‌కీలతో ఫిషింగ్ దాడులనుంచి పూర్తి రక్షణ లభిస్తుందని గూగుల్ చెబుతోంది. పాస్‌కీలు వాడేటప్పుడు వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఫింగర్ ప్రింట్, ఫేషియల్ స్కాన్ లేదా ప్యాటర్న్ లాక్ ఉపయోగించి తమ అకౌంట్‌లోకి లాగిన్ కావొచ్చు.

## ఇంగ్లండ్ కంచుకోటలో 23 ఏళ్లుగా ఓటమి.. గిల్ సేన చరిత్ర తిరగరాసేనా..?


సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టు అసాధారణ పోరాటానికి నిదర్శనాలు చాలానే. గత పదేళ్ల కాలంలో విదేశీ గడ్డపై చరిత్రాత్మక విజయాలు సాధించింది టీమిండియా. ఇప్పుడు మరోసారి సంచలన ప్రదర్శనతో రికార్డులను తిరగరాసే అవకాశం టీమిండియాకు వచ్చింది. ఎందుకంటే.. గత 23 ఏళ్లుగా హెడింగ్లే మైదానంలో భారత్‌కు ఓటమి ఎదురవుతూనే ఉంది. కెప్టెన్లు మారినా సరే అక్కడ గెలుపు సంతకం మాత్రం సాధ్యం కాలేదు. అయితే.. ఈసారి యువరక్తంతో నిండిన శుభ్‌మన్ గిల్సేన అద్భుతం చేయాలనుకుంటోంది.డబ్ల్యూటీసీ సైకిల్‌లో తొలి సిరీస్, తొలి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించి.. ఆతిథ్య ఇంగ్లండ్‌కు కొత్త రికార్డు నెలకొల్పానే కసితో ఉన్నారు కుర్రాళ్లు. ఇంగ్లండ్‌కు కంచుకోటగా పేరొందిన లీడ్స్‌లోని హెడింగ్లే మైదానం భారత జట్టుకు ఎన్నో పీడకలల్ని మిగిల్చింది. ఈ గ్రౌండ్‌లో ఆతిథ్య జట్టు ఆధిపత్యానికి టీమిండియా



తలొగ్గిన సందర్భాలు చాలానే. అయితే..1979లో తొలిసారి హెడింగ్లేలో టీమిండియా మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. సునీల్ గవాస్కర్ వీరోచిత పోరాటంతో పరువు కాపాడుకున్న భారత్.. 1986లో మాత్రం పంజా విసిరింది.

## కనుచూపు మేర పచ్చని పైరులా నేటి స్టాక్ మార్కెట్లు

ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య గత కొన్ని సెషన్లలో భారత మార్కెట్లలో అస్థిరమైన ట్రేడింగ్ సెషన్ చూశాం. అయితే, ఇవాళ శుక్రవారం నిఫ్టీ, సెన్సెక్స్ తదితర మార్కెట్ సూచీలు ఒక అద్భుతమైన బ్రేక్‌అవుట్‌ను చూశాయి.కనుచూపు మేర పచ్చని పైరులా నేటి స్టాక్ మార్కెట్లుబిజినెస్ డెస్క్: ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య గత కొన్ని సెషన్లలో భారత మార్కెట్లలో అస్థిరమైన ట్రేడింగ్ సెషన్ చూశాం. అయితే, ఇవాళ శుక్రవారం నిఫ్టీ, సెన్సెక్స్ తదితర మార్కెట్ సూచీలు ఒక అద్భుతమైన బ్రేక్‌అవుట్‌ను చూశాయి. నిఫ్టీ ఏకంగా ఇవాళ 319 పాయింట్లు అధికంగా పైకి ఎగసింది. ఈ ఉదయం సానుకూల సంకేతాలతో మొదలైన తర్వాత, మార్కెట్ సెషన్ ప్రారంభంలో బాగా పెరిగింది. సెషన్ మధ్యలో నుండి చివరి వరకు అప్‌సైడ్ మొమెంటం కొనసాగింది. ఇలాగే కదిలి నిఫ్టీ గరిష్ట స్థాయిల దగ్గర ముగిసింది.మార్కెట్లు ముగిసే సమయానికి, సెన్సెక్స్ 1,046.30 పాయింట్లు లేదా 1.29 శాతం పెరిగి 82,408.17 వద్ద ఉంది. నిఫ్టీ 319.15 పాయింట్లు లేదా 1.29 శాతం పెరిగి 25,112.40 వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది.




మెటల్, పిఎస్‌యు బ్యాంక్, రియాల్టీ, పవర్, టెలికాం, క్యాపిటల్ గూడ్స్ 1-2 శాతం పెరిగాయి. దాదాపు అన్ని రంగాల సూచీలు ఇవాళ గ్రీన్‌లో ఉన్నాయి. జియో ఫైనాన్షియల్, ఎం అండ్ ఎం, భారతీ ఎయిర్‌టెల్, భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించగా.. హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకి, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వంటి సంస్థలు నష్టపోయాయి.గత మూడు ఏర్పడిన తర్వాత రోజువారీ చార్ట్‌లో ఇవాళ లాంగ్ బుల్ క్యాండిల్ పడంది. ఈ మార్కెట్ గమనం నిర్ణయాత్మక అప్‌సైడ్ బ్రేక్‌అవుట్‌ను సూచిస్తుంది. వీక్లీ చార్టులో నిఫ్టీ గత వారం పదునైన లాంగ్ బుల్ క్యాండిల్‌ను ఏర్పాటు చేసింది. బలమైన యూరోపియన్ మార్కెట్ సంకేతాలు.. సానుకూల డౌ ఫ్యూచర్స్ స్థానిక బెంచ్‌మార్క్‌లలో భారీ ర్యాలీని ప్రేరేపించడంతో మార్కెట్లు కన్సాలిడేషన్‌ను చూశాయి.

## ఎగిసిపడుతున్న ఆహార-ఇంధనేతర ఉత్పత్తుల ధరలే ఆందోళనకరం: క్రిసిల్

కోల్‌కతా, జూన్ 19: వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం గత నెలలో తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థిక వ్యవస్థకు శుభ శకునమే అయినప్పటికీ.. ఆహారేతర, ఇంధనేతర ద్రవ్యోల్బణాలు ఇంకా ఎక్కువగానే ఉండటం ఆందోళనకరమేనని ప్రముఖ రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ లిమిటెడ్ అభిప్రాయపడింది. మే నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం దిగిరావడం కలిసొచ్చింది. అయితే వరుసగా 4 నెలల నుంచి ఆహార-ఇంధనేతర ద్రవ్యోల్బణాలు 4 శాతంపైనే కదలాడుతుండటం మాత్రం ఆమోదయోగ్యం కాదని క్రిసిల్ అంటున్నది. ఆహార, ఇంధన ఉత్పత్తులు మినహా మిగతా వాటి ధరలు పరిస్థితులు ఇలాగే ఉంటే కీలకమైన రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించే ప్రమాదం ఉందని, ఇదే జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకు పెరుగుదల దేశంలో బలపడుతున్న డిమాండ్‌కు అడ్డం పడుతుందని అంటూనే.. ధరలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందనీ చెప్తున్నది. కాగా, దేశీయ పరిస్థితుల కంటే అంతర్జాతీయ ఆర్థిక ఒడిదొడుకులే ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీస్తున్నాయని క్రిసిల్ పేర్కొన్నది.బంగారం ధరలపై..దేశంలో బంగారం ధరలు



అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా కదులుతున్నాయని క్రిసిల్ తెలిపింది. గోల్డ్ రేట్లపై దేశీయ కారణాల ప్రభావం చాలా తక్కువేనని కూడా పేర్కొన్నది. అయితే రిటైల్ దేశాలతో పోల్చితే భారత్‌లో బంగారం వరుసగా మూడోరోజూ గురువారం రూపాయి విలువ 30 పైసలు పడిపోవడంతో రెండు నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమనడంతో రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 30 పైసలు పడిపోయి 86.73 వద్ద నిలిచింది. గత మూడు రోజుల్లో 69 పైసలు పడిపోయినట్టు అయింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనుకావడం, ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం కూడా రూపాయిపై ప్రతికూల ప్రభావం పడిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

# వెండికి తగ్గిన డిమాండ్

**న్యూఢిల్లీ,** గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన వెండి ఎట్టకేలకు శాంతించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.1,000 తగ్గి రూ.1,07,200కి దిగొచ్చింది. ఈవారంలో వెండి ధర చారిత్రక గరిష్ఠ స్థాయి రూ.1,08,200 పలికిన విషయం తెలిసిందే.రికార్డు స్థాయికి దూసుకుపోవడంతో వెండిని కొనుగోలు చేయడానికి సామాన్యులు జంకుతున్నారు. వెండితోపాటు బంగారం ధరలు కూడా దిగొచ్చాయి. బంగారం ధర రూ.150 తగ్గి రూ.1,00,560గా నమోదైంది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.99,800కి తగ్గింది. వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతూ అమెరికా ఫెడరల్




రిజర్వు తీసుకున్న నిర్ణయంతో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయని తయారీదారులవిశ్లేషకులు చెపుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నాగార్జున, ధనుష్.. కుబేరా ఎలా ఉందంటే! ట్విట్టర్ రివ్యూ

ధనుష్ హీరోగా, నాగార్జున ప్రత్యేక పాత్రలో శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర'.. అనే ప్రకటన వచ్చిన నాటి నుంచే ఈ సినిమాపై ఆసక్తి మొదలైంది. శేఖర్ కమ్ముల తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకొచ్చి విభిన్నంగా ఆలోచించి రాసుకున్న కథ ఇదని, ప్రచార చిత్రాలు చెప్పకనే చెప్పాయి. క్రేజీ కాంబినేషన్ కావడంతో సినిమాపై అంచనాలు సహజం. కానీ ప్రచార చిత్రాలు ఆ అంచనాలను పదింతలు చేశాయి. మరి అందరి అంచనాలనూ 'కుబేర' అందుకున్నాడా? శేఖర్ కమ్ముల చేసిన ఈ కొత్త ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలియాలంటే ముందు కథలోకి వెళ్లాలి.కథ:సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉన్న లక్షల కోట్ల ఖరీదు చేసే ఆయిల్ నిక్షేపాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజ్(జిమ్ సర్ఫ్) కన్ను పడుతుంది. ప్రభుత్వాన్ని కొని అయినా సరే.. ఆ అయిల్ నిక్షేపాన్ని సొంతం చేసుకోవాలని ప్రయాత్నాలు మొదలుపెడతాడు నీరజ్. ప్రభుత్వ పెద్దలను లక్ష కోట్లు ఎర వేయడంతో.. వాళ్లు నీరజ్‌కు సముద్రాన్ని రాసిస్తారు. ఆ లక్షకోట్ల నల్ల ధనం ప్రభుత్వ పెద్దలకు చేరాలంటే ముందు అది వైట్ మనీగా మారాలి. అలా మార్చగల ఒకేఒక్క వ్యక్తి సీబీఐ ఆఫీసర్ దీపక్(అక్కినేని నాగార్జున). కొందరి కుట్రల వల్ల అన్యాయంగా జైలు శిక్ష అనుభవిస్తున్న దీపక్‌ను ఈ విషయంలో సాయం కోరతాడు నీరజ్. జైలు నుంచి విడిపించడమే కాక, కావాల్సినంత డబ్బు కూడా ఇస్తామనడంతో.. స్వతహాగా నిజాయితీ పరుడైన దీపక్.. కుటుంబం కోసం నీరజ్‌తో తప్పక చేయి కలుపుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో నాలుగు బినామీ ఖాతాలలో లక్ష కోట్లు బదిలీ చేయాలని ప్లాన్ చేస్తారు. దాని కోసం నలుగురు బెగ్గర్లను సెలక్ట్ చేస్తారు. వారిలో దేవ(ధనుష్) ఒకడు. మరి దీపక్ ప్లాన్ వర్కవుట్ అయిందా? అసలు ఈ కథలో దేవా పాత్ర ఏంటి? దేవాకూ, దీపక్‌కూ మధ్య సంబంధం ఏంటి? పారిశ్రామిక వేత్త నీరజ్ ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలకు




సమాధానమే మిగతా కథ.విశ్లేషణ:కుంభకోణాలు, స్కామ్‌ల నేపథ్యంలో కథలు చాలా వచ్చినా.. కథలో బెగ్గర్లను ఇన్వాల్వ్ చేయడం మాత్రం నిజంగా కొత్త ప్రయత్నమే. జీవితంలో ఎలాంటి లక్ష్యాలూ లేని ఓ బిచ్చగాడు, నిజాయితీని నమ్ముకొని జైలు పాలైన ఓ ప్రభుత్వ ఉద్యోగి. వీరిద్దరి మధ్య డబ్బే ఊపిరిగా బతికే ఓ అవినీతిపరుడు. ఈ ముగ్గురు మధ్య నడిచే డ్రామాని దర్శకుడు శేఖర్ కమ్ముల ఆసక్తిగా నడిపించాడు. తన మార్క్ కథనంలో ఈ సినిమాకు ఓ ప్రత్యేకతను తీసుకొచ్చాడు. నిజానికి ఇది శేఖర్ కమ్ముల జానర్ కాదు. ఇలాంటి ప్రయత్నం ఆయనకు ఇదే ప్రథమం. అయినా.. ఆకట్టుకునేలా తీశారు. కాకపోతే.. ఈ సినిమాకు నిడివి ఇబ్బందికరంగా మారింది. సాగడంతో ఒక దశలో ఆడియన్స్ కాస్తంత ఇబ్బందిపడ్డారనే చెప్పాలి. మొత్తంగా ఓ బిలియనీర్ల ప్రపంచాన్నీ, గుడిమెట్ల దగ్గర భిక్షాటనం చేసి బతికే యాచకుల ప్రపంచాన్నీ, ప్రేమకోసం అయినవారిని వదులుకొని, చివరకు వె ూ న పో ం ు బ్ర త ు క ు దె ర ు వు కో న ం వెతుక్కుంటున్న ఓ మధ్య తరగతి అమ్మాయి ప్రపంచాన్నీ.. ఒకే స్క్రీన్‌పై చూపించడం.. వారి వ్యక్తిత్వాలను ఆవిష్కరించడం నిజంగా సాహసమే. పెట్టుబడి దారుల కబంధహస్తాల్లో దేశం నలిగిపోతున్నదని, సామాన్యుల జీవితాలు ఈ కారణంగా చితికిపోతున్నాయని చెప్పే ప్రయత్నం చేశాడు శేఖర్ కమ్ముల.ఎవరెవరు ఎలా చేశారు?ఈ కథలో ముందు నాగార్జున గురించి చెప్పుకోవాలి. ఆయన పోషించిన దీపక్ పాత్రలో ఎన్నో సంఘర్షణలున్నాయి. కుటుంబం కోసం నిజాయితీని వదులుకొని, తప్పు చేస్తున్నానన్న పాపభీతితో నలిగిపోయే పాత్ర ఆయనది. నిజంగా తన పాత్రకు వందశాతం న్యాయం చేశారు నాగార్జున. ఈ మధ్యకాలంలో ఆయన దొరికిన మంచి పాత్ర ఇది. ఇక ధనుష్.. బిచ్చగాడుగా ఒదిగిపోయాడు. ఆ పాత్రలోని అమాయకత్వం, మూర?త్వం అన్నీ అద్భుతంగా పండించాడు. ఈ కథలో రష్మిక పోషించిన సమీరా పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి . ఉన్నంతలో చాలా గొప్పగా నటించింది రష్మిక. ఓ వైపు తన సమస్యలతో బాధపడుతూ, మంచితనంతో కొత్త సమస్యలను తెచ్చుకునే పాత్ర ఆమెది. తను మంచి నటి అని మరోసారి రుజువు చేసింది కుబేర చిత్రం. జిమ్ సర్ఫ్ ట్కస్టైలిష్ విలనిజంతో ఆకట్టుకున్నార .సాంకేతికంగా.శేఖర్ కమ్మల స్క్రీన్‌ప్లే విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడితే బావుండేది అనిపించింది. సినిమా స్లోగా, లెన్తీగా ఉండటం కాస్త మైనస్. ఇక దేవిశ్రీప్రసాద్ నేపథ్య సంగీతం సినిమాకు ప్రధాన బలం. చాలా సన్నివేశాల్ని ఆయన ఆర్.ఆర్. నిలబెట్టింది. నికేత్ బొమ్మిశెట్టి కెమెరా పర్లేదనిపించింది. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త శ్రద్ధ తీసుకుంటే బావుండేది. మొత్తంగా 'కుబేర' ఓ కొత్త ప్రయత్నం. వైవిధ్యాన్ని ఇష్టపడే ప్రేక్షకులకు 'కుబేర' నచ్చొచ్చు

## ఆడపులికి క్లీంకార పేరు.. నెహ్రూ జూ పార్క్ బృందానికి థాంక్స్ చెప్పిన ఉపాసన

మెగా కోడలు రామ్‌చరణ్ సతీమణి ఉపాసన హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు తెలిపింది. జూలో ఉన్న ఒక ఆడపులికి తన కూతురి పేరు క్లీంకార అని పెట్టిన సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రత్యేక పోస్ట్ పెట్టింది. ఒక సంవత్సరం క్రితం, అది కేవలం ఒక చిన్న పులి పిల్ల. కానీ ఈ రోజు అల్లరి చేసే ఆడపులిగా మారింది. నా కూతురు క్లీంకార పేరునే ఈ పులికి పెట్టడం చాలా సంతోషంగా ఉంది. ఈ విధంగా ప్రేమాభిమానాలు చూపించిన నెహ్రూ జూలాజికల్ పార్క్ బృందానికి ధన్యవాదాలు. వన్యప్రాణులు అడవిలోనే ఉంటాయని మనం నమ్ముతుంటాం. అదేవిధంగా జంతువులను సంరక్షించే ప్రయత్నాలను సైతం మద్దతు తెలుపుతుంటాం. అని ఉపాసన రాసుకోచ్చింది. అనంతరం ఇద్దరు క్లీంకారలతో కలిసి దిగిన జూలాజికల్ పార్క్‌లోని పులి పిల్లలను గురువారం ఉపాసన కొణిదెల దత్తత తీసుకుంది. తన కుమార్తె క్లీంకారతో కలిసి జూను సందర్శించిన ఆమె, అక్కడ వివిధ



జంతువుల ఎన్‌క్లోజర్లను వీక్షించారు. అనంతరం జూపార్క్ డైరెక్టర్ డా. సునీల్ ఎస్. హిరేమత్‌ను కలిసి పులి పిల్లలను దత్తత తీసుకుంటున్నట్లు తెలియజేశారు. వాటి పోషణకు అవసరమైన నిధులను చెక్కు రూపంలో జూపార్క్ డైరెక్టర్‌కు అందజేశారు

## 8 వసంతాలు రివ్యూ: కవితాత్మక ప్రేమకథ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యిందా?

ఫణీంద్ర నర్సెట్టి%ఔ% పేరు వినగానే 'మను' సినిమా గుర్తొస్తుంది. ఆ సినిమా ఒక ప్రయోగం. ఒరిజినల్ ఫిల్మ్ మేకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఫణీంద్ర ఇప్పుడు మైత్రీ మూవీ మేకర్స్ లాంటి ప్రముఖ సంస్థలో 8 వసంతాలు తీశాడు. మ్యాడ్ మూవీ ఫేం అనంతిక సనీల్ కుమార్ టైటిల్ రోల్ పోషించడం, ప్రచార చిత్రాల్లో స్వచ్ఛమైన ప్రేమకథ కనిపించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. మరి ఆ ఆసక్తి సినిమాలో కొనసాగిందా? ఈ కవితాత్మక ప్రేమకథ ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచిందో రివ్యూలో చూద్దాంకథ గురించి8 వసంతాలు చిత్రంలో కథ వెదకడం కంటే ఇదొక ప్రయాణం అని చెప్పడం సబబు. శుద్ధి అయోధ్య (అనంతిక సనీల్ కుమార్) పదిహేడు ఏళ్లకే ఓ పుస్తకం రాసి పేరుతెచ్చుకుంటుంది. అక్కడి నుంచి మరో ఎనిమిది ఏళ్లు ఆమె జీవితంలో చోటుచేసుకున్న ప్రేమ, బ్రేకప్, బాధ్యతలు, త్యాగాలు%ఔ% ఇలానే అనేక సంఘటనలు, పరిస్థితుల సమాహారమే ఈ సినిమా.కథ విశ్లేషణ:జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తన మృదుత్వం కోల్పోకుండా ధైర్యంగా నిలబడిన ఓ అమ్మాయి కథే 8 వసంతాలు. ఒక ప్రేమకథకు కావాల్సిన మంచి సంగీతం, సాహిత్యం, విజువల్ బ్యూటీ%ఔ% అన్నీ సినిమాకి వున్నాయి. ప్రధాన పాత్రలు రచయితలు కావడం వలన కథకు ఓ పోయెట్రీ టచ్ కూడా దొరికింది. ఆలోచింపజేసే సంభాషణలు కుదిరాయి.కథా గమనం చూసుకుంటే తొలి సగం నెమ్మదిగా సాగుతున్నప్పటికీ ఎంగేజింగ్‌గా వుంటుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ సీక్వెన్స్‌ని చక్కగా మలిచారు. అయితే సెకండ్ హాఫ్‌లో ప్రయాణం కాస్త అలసటగా సాగుతున్న భావన




కలుగుతుంది. కథలో పెద్ద ప్రోగ్రెస్ కనిపించదు. కానీ క్లైమాక్స్ తీర్చిదిద్దిన తీరు బావుంది. ఫణీంద్ర నర్సెట్టి మరోసారి తన మార్క్ ని నిలబెట్టుకున్నాడు.నటీనటుల నటన:శుద్ధి అయోధ్య పాత్రలో అనంతిక సనీల్ కుమార్ ఒదిగిపోయింది. చాలా పరిణితితో ఆ పాత్రను చేసింది. ఎనిమిదేళ్ల ప్రయాణంలో వయసుతో పాటు వచ్చే మార్పులను ఆ పాత్ర ప్రదర్శించిన తీరు చాలా సెటిల్డ్‌గా వుంటుంది. హను రెడ్డి హుందాగా కనిపించాడు. అనంతిక, హను రెడ్డి కెమిస్ట్రీ బావుంది. రవి దుగ్గిరాల నటన కూడా పర్వాలేదనిపిస్తుంది. కన్నా పసునూరి తన పాత్రకు తగ్గట్టుగా కనిపించాడు. మిగతా నటులు పరిధి మేర కనిపించారు.టెక్నికల్‌గా:నిర్మాణం పరంగా ఉన్నతంగా వుంది. విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ చక్కగా కుదిరింది. ఒక్కో ఫ్రేమ్ ఓ పెయింటింగ్‌లా ఉంటుంది. హేషమ్ అబ్దుల్ వాహేబ్ సంగీతం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లింది. పాటలు వినసొంపుగా వున్నాయి. దర్శకుడు మాటల రచయిత కూడా మెప్పించాడు. ఆయన రాసిన మాటల్లో మంచి ఘాడత వుంది. అయితే కొన్ని డైలాగులు ఫోర్స్‌గా అనిపించే ఛాన్స్ కూడా వుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఎక్కడా రాజీపడలేదు. చాలా మంచి ప్రొడక్షన్ వాల్యూస్ కనిపించాయి. భావుకతతో కూడిన సినిమాను చూడాలనుకునే ప్రేక్షకులకు 8 వసంతాలు మంచి ఆప్షన్.

# కథే అన్నిటికన్నా పెద్దది

నలభై ఏండ్ల సినీ కెరీర్‌లో వంద సినిమాల మైలురాయికి చేరువయ్యారు అగ్రనటుడు నాగార్జున. ఈ ప్రయాణంలో ఎన్నో అపూర్వ విజయాలు ఉన్నాయి. ఎవరికీ సాధ్యంకాని రీతిలో క్లాసిక్ చిత్రాలకు చిరునామాగా నిలిచారు. ప్రయోగాలు, పాన్ ఇండియా ట్రెండ్ అనే మాటలు అంతగా వినిపించని రోజుల్లోనే ఆ దిశగా అడుగులు వేసి విజయాలు దక్కించుకున్నారు. ఆయన ధనుష్‌తో కలిసి నటించిన తాజా పాన్ ఇండియా చిత్రం 'కుబేర' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. శేఖర్‌కమ్ముల దర్శకుడు. ఈ సందర్భంగా నాగార్జున పంచుకున్న విశేషాలు..

నేను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంటాను. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలాంటి ఖాతాలు లేవు. ట్విట్టర్‌లో ఎప్పుడో ఒక పోస్ట్ పెడతాను. మళ్లీ దానివైపు కూడా చూడను. సోషల్ మీడియా తాలూకు ఫేక్, పెయిడ్ పబ్లిసిటీని నేను నమ్మను. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటున్నా కాబట్టే మనసు హాయిగా ఉంది (నవ్వుతూ). నా దృష్టిలో సోషల్ మీడియా అన్నది పెద్ద భూతం. ఫేస్‌బుక్‌లో నా అఫీషియల్ అకౌంట్ టిక్ మార్క్‌తో ఫ్యాన్స్ ఓ పేజీని నడుపుతున్నారు.నా దృష్టిలో పెద్ద సినిమా అని ప్రత్యేకంగా ఏమీ ఉండదు. ఇప్పుడు అన్నిటికంటే కథే పెద్దది. అలాగే రికార్డులు కూడా శాశ్వతం కాదు. అవి బ్రేక్ అవుతూనే ఉంటాయి. పెద్ద సినిమాలు ఎన్నో ఫ్లాప్ అయిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి అలాంటి విషయాలను నేను పెద్దగా పట్టించుకోను. మంచి పాత్రలపైనే దృష్టి పెడుతున్నా. రేప్పొద్దున ఎవరైనా దర్శకుడు అద్భుతమైన కథ చెబితే కమెడియన్ రోల్ చేయడానికి కూడా వెనుకాడను.మల్టీస్టారర్స్ మీకు కొత్తేమీ కాదు. కానీ, చాలా విరామం తర్వాత 'కుబేర' వంటి మల్టీస్టారర్ చేయడం ఎలా అనిపించింది?కొత్త కథలు రావాలంటే హీరోలు కలిసి పనిచేయాల్సిందే. ఈ ట్రెండ్ ఎప్పటినుంచో ఉంది. నాన్నతోపాటు ఎన్టీఆర్, కృష్ణ, శోభన్‌బాబు లాంటివారు ఎన్నో మల్టీస్టారర్స్‌లో భాగమయ్యారు. ఇక 'కుబేర' విషయానికొస్తే.. శేఖర్ కమ్ములతో ఎప్పటినుంచో పనిచేయాలనుకుంటున్నా. 'ఆనంద్' నుంచి ఆయన సినిమాలంటే చాలా ఇష్టం. 'కుబేర' కథ చెప్పినప్పుడు బాగా నచ్చింది. ఇలాంటి కథలు ఈ తరానికి చెప్పాల్సిన అవసరం ఉందనిపించింది.'కుబేర' సోషల్ డ్రామా కదా.. కమర్షియల్ ఎలిమెంట్స్‌కు స్కోప్ తక్కువగా ఉంటుందనే భావన ఎప్పుడైనా కలిగిందా?అలాంటిదేమీ లేదు. 'కుబేర' పక్కా కమర్షియల్ సినిమా. శేఖర్ కమ్ముల కథలన్నీ సెన్సిబుల్, సోషల్ రిలవెంట్‌గా ఉంటాయి. వాటిలో కావాల్సినంత కమర్షియల్ హంగులూ కనిపిస్తాయి. 'లవ్‌స్టోరీ'



సినిమాను తీసుకుంటే..ఆ కథలో ఓ ఇష్యూని చర్చిస్తూనే అద్భుతమైన పాటలతో సినిమాను కలర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేశాడు. 'కుబేర' కూడా సామాజిక అంశాలతో ముడిపడిన కమర్షియల్ కథే!'కుబేర' కథలో మీకు నచ్చిన అంశాలు..సమాజంలోని ఆర్థిక అంతరాలను చర్చించే కథ ఇది. సంపన్నులు, మధ్యతరగతి వర్గం, దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేదలు.. ఈ మూడు ప్రపంచాలను, వాటి మధ్య సంఘర్షణను చూపిస్తుంది. నేటి సమాజానికి ఈ కథ బాగా కనెక్ట్ అవుతుంది. ఇందులో నేను సీబీఐ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తా. అతను మంచి, చెడుల మధ్య ఊగిసలాడుతూ ఉంటాడు. తనో మధ్యతరగతి వ్యక్తి. నా క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి.శేఖర్ కమ్ముల అద్భుతంగా డిజైన్ చేశారు. సెటిల్డ్ పెర్ఫార్మెన్స్‌కు మంచి స్కోప్ ఉన్న పాత్ర చేయడం సంతృప్తిని ఇచ్చింది.సాధారణంగా అభిమానులు తమ హీరోలను ఫుల్‌లెంగ్త్ పాత్రల్లోనే చూడాలనుకుంటారు. మీరేమో ఇతర హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఈ విషయంలో ఫ్యాన్స్‌కు మీరేం చెబుతారు?కథలు నచ్చాయి కాబట్టి క్యారెక్టర్స్ చేస్తున్నా. నటుడిగా ఒకే పరిధికి పరిమితమైపోవద్దు. అన్ని రకాల పాత్రలు చేయాలి. న్యూ ఏజ్ డైరెక్టర్స్ అద్భుతమైన కంటెంట్‌తో వస్తున్నారు. అలాంటివారిని ఎంకరేజ్ చేయాలి. క్యారెక్టర్ రోల్స్‌తోపాటు సోలో హీరోగా కొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.శేఖర్ కమ్ముల దర్శకత్వంలో అమల, నాగచైతన్య నటించారు. ఇప్పుడు మీ వంతు. ఈ ఎక్స్‌పీరియన్స్ ఎలా అనిపించింది?శేఖర్ కమ్ములతో నాగచైతన్య 'లవ్‌స్టోరీ' చేశాడు. ఆ సినిమా నాకు కూడా బాగా నచ్చింది. శేఖర్ గురించి నాగచైతన్య చాలా మంచి విషయాలు చెప్పాడు. 'మీరు ఆయన వర్క్‌ని తప్పకుండా ఇష్టపడతారు నాన్న.. షూటింగ్‌ను బాగా ఎంజాయ్ చేస్తారు' అని చైతూ అన్నాడు.త్వరలో 100వ చిత్రాన్ని చేయబోతున్నారు. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలుపెట్టబోతున్నారు?తమిళ దర్శకుడు కార్తీక్ నా వందో చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతున్నాడు. త్వరలో అనౌన్స్‌వె ంట్‌తోపాటు సినిమాకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తాం. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్ పెట్టాం'కుబేర'లో మీ క్యారెక్టర్‌ను తీర్చిదిద్దిన విధానం ఎలా ఉంటుంది?నా బాడీలాంగ్వేజ్, మాట్లాడే విధానం, ప్రత్యర్థులకు కౌంటర్ ఇచ్చే తీరు చాలా కొత్తగా అనిపిస్తాయి. నా క్యారెక్టర్‌లో ఆల్ షేడ్స్ కనిపిస్తాయి (నవ్వుతూ). శేఖర్ నా పాత్రను చాలా గొప్పగా డిజైన్ చేశాడు. కథలోనే కొత్త పాయింట్ ఉంది కాబట్టి ప్రతి క్యారెక్టర్‌తో ప్రేక్షకులు సులభంగా కనెక్ట్ అవుతారు. రష్మిక మందన్న పాత్ర సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. 'ఈ సినిమాకు నువ్వే స్టార్' అని తనతో చెప్పాను.'కూలీ' చిత్రంలో విలన్‌గా నటిస్తున్నారు కదా.. ఆ ఎక్స్‌పీరియన్స్ గుర్తింపుర్తిస్థాయి విలన్ పాత్ర అది. దర్శకుడు లోకేశ్ కనకరాజ్ నా పాత్రను ట్కస్టైలిష్‌గా డిజైన్ చేశారు. నా క్యారెక్టర్‌లో కొత్తదనంతోపాటు పెద్ద స్పాన్ ఉన్న సినిమా కాబట్టి విలన్‌గా నటిస్తున్నా. అంతమాత్రాన భవిష్యత్తులో కూడా ఇక విలన్ పాత్రలే చేస్తానని అనుకోవద్దు (నవ్వుతూ).

## ఈసారి ఫీల్ గుడ్ ఎమోషన్‌తోపాటు యాక్షన్ కూడా

నాగచైతన్య కార్తీక్‌వర్మ దండుకలయికలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే! చైతన్యకు ఇది 24వ సినిమా. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇటీవల ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు. అయితే చై ఈ సినిమా చేస్తూనే తన 5వ సినిమా గురించి కూడా రంగం సిద్ధం చేస్తున్నాడు. తనతో 'మజిలీ' చిత్రం తీసిన దర్శకుడు శివ నిర్వాణ చెప్పిన కథకు చైతూ ఓకే చెప్పేశాడట. కొన్నాళ్లుగా ఈ ఇద్దరి మధ్య చర్చలు నడుస్తూనే ఉన్నాయి. అతను చెప్పిన కథతోనే తన 25వ సినిమాగా పట్టాలెక్కిస్తే బాగుంటుందని చైతూ భావిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మించనుంది. ఇప్పటికే నిర్మాతలు హీరోకి, దర్శకుడిగా అడ్వాన్స్ ఇచ్చారని టాక్. దర్శకుడు శివ ప్రస్తుతం డైలాగ్ వెర్షన్ సిద్ధం చేస్తున్నాడు.వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'మజిలి' సినిమా ప్రేక్షకాదరణ పొందింది. ఆ తరవాత నానితో తీసిన టక్ జగదీష్' సరైన ఫలితం ఇవ్వలేదు. అప్పటి నుంచి శివ కథలపై దృష్టి పెట్టాడు. సరైన అవకాశం కోసం ఎదురు చూశారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఫీల్ గుడ్ ఎమోషన్‌తోపాటు కాస్త యాక్షన్ కథ రాసుకున్నాడని సన్నిహితుల ద్వారా తెలిసింది. ఈ యేడాది చివర్లో ఈ సినిమా సెట్స్‌కి వెళ్లే



అవకాశం ఉంది. ప్రస్తుతం కార్తీక్ వర్మ నాగచైతన్యతో తీస్తున్న సినిమాకు 'వృషకర్మ' అనే టైటిల్ పరిశీలిస్తునట్లు సమాచారం. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తుంది. స్టూడియోలో వేసిన భారీ సెట్‌లో చిత్రీకరణ కొంత పూర్తి చేశారు. అక్కడ కొంతమేర షూటింగ్ చేశారు. ప్రస్తుతం మరో కీలక షెడ్యూల్ చేస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గాపరిశీలిస్తునట్లు మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది.

## కొత్త కారు కొన్న సందీప్ రెడ్డి వంగా.. ఫొటోలు వైరల్

అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కొత్త కారు కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. సందీప్ తన గ్యారేజ్‌లోకి ఆకుపచ్చ రంగులో ఉన్న సరికొత్త మినీ కూపర్ కారును కొన్నాడు. ఈ కారుకు పూజలు చేయించి, బయటకు తీస్తున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్



అవుతున్నాయి. సందీప్ కొనుగోలు చేసిన ఈ మినీ కూపర్ మోడల్ 'కూపర్ %యా%' లేదా '%జీజఔ%' అయి ఉంటుందని సినీ వర్గాల నుంచి సమాచారం. ఈ మోడల్ ధర సుమారుగా రూ. 50 లక్షలకు పైగానే తెలుస్తుంది.సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ హీరోగా స్పిరిట్ అనే సినిమాను తెరకెక్కించబోతున్నాడు. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనున్న ఈ చిత్రంలో యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రీ కథానాయికగా నటించబోతుంద

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861